సరికొత్త స్టాకు ఇప్పుడే వచ్చింది!
బొరంగాబాద్ సిల్కు చీరలు
రంగులలోను, డిజైన్లలోను, రకాలలోను అరుదైనవి
... అనేకమైన ధరలు ...
అక్బర్ బదర్స్
ఆబిడ్ రోడ్, ఫోన్: 6818, హైదరాబాద్

Regd. No. H-534

4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha — సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం — Hyderabad

ముఖ్య సమాచారం!
విలువారు, మధ్యతరగతి కుటుంబీకులు, మా ఆప్టల్ మిక్ రిఫ్రాక్షన్ స్టుచే దృష్టిని పరీక్షించుకొని, సరసమైన ఖరీదులపై సరియైన కళ్లజోళ్లను, మర్యాదతోకూడిన సేవను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చును. క్రింది వారితో సంప్రదించండి:
దస్తూర్ వారి ఆప్టల్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్
87-బి. సరోజినీ దేవిరోడ్, సికిందరాబాద్
(Rhan & Sons) ఫోన్ నెం: 6186

సంపుటి 4 — హైదరాబాదు సోమవారం 6-10-1958 — సంచిక 97

నవంబర్ ఒకటవ తేదీనుంచి కొత్త వేతనాల స్కేళ్ళు అమలు

జపాన్ సార్వభౌమునికి రాష్ట్రపతి ఆహ్వానం

టోక్యో, అక్టోబర్ 5

జపాన్ సార్వభౌముడు శ్రీ హిరోహితోను, రాణిని, యువరాజు అకిహితోను భారతదేశానికి రావలసిందిగా రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆహ్వానించారని ఇక్కడి భారత రాయబారి కార్యాలయం నేడు ప్రకటించినది.

నిన్న సాయంకాలం జపాన్ సార్వభౌముడు రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పటానికి వెళ్ళినప్పుడు ఆయనకు ఆహ్వానం అందజేయబడిందని ఆ ప్రకటనలో తెలుపబడింది.

జపాన్ నుంచి బయల్దేరి వెళ్ళేముందు రాష్ట్రపతి సార్వభౌముడికి పంపిన ఉత్తరాన్ని రాయబార కార్యాలయం నేడు పత్రికలకు విడుదల చేసినది. ఈ లేఖలో రాష్ట్రపతి జపాన్‌లో తమపట్ల ప్రదర్శించబడిన ప్రేమాదరాలకు తమకు చేసిన సత్కారానికి కృతజ్ఞత లర్పించారు. తమ ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత దృఢతరం కావాలని రాష్ట్రపతి ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

—

చంద్రమండలానికి రాకెట్

10 రోజులలో అమెరికా రెండవ ప్రయత్నం చేయవచ్చునట

వాషింగ్టన్, అక్టోబర్ 5

చంద్రమండలానికి రాకెట్ పంపటానికి అమెరికా తన రెండవ ప్రయత్నాన్ని వచ్చే 10 రోజులలో చేయవచ్చునని తెలుస్తున్నది.

ఢిల్లీకి రాష్ట్రపతి ఆగమనం

పాలం విమానాశ్రయంలో ఘన స్వాగతం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జపాన్ పర్యటన పూర్తిచేసుకొని ఈరోజు సాయంకాలానికి ఢిల్లీ చేరుకున్నారు.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వారి ప్రత్యేక సూపర్ కాన్స్టిలేషన్ విమానంలో రాష్ట్రపతి ఇక్కడికి వచ్చారు.

సాయంకాలం సుమారు 7 గంటల సమయానికి రాష్ట్రపతి విమానంలో నుంచి దిగుతూఉంటే ఆయనను ఆహ్వానించటానికి వచ్చిన ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

రాష్ట్రపతి విమానంలోనుంచి క్రిందకి దిగినవెంటనే సైనిక బ్యాండుదళం వారు "జనగణమన" గీతం వాయించారు. ఆనమయానికి అక్కడ హాజరైన సేనాధిపతులు రాష్ట్రపతికివందనం సమర్పించారు. సంధ్యాకాలం తర్వాత సైనికవిన్యాసం జరిపేఆచారం లేదు గనక రాష్ట్రపతికి సైనికవందనం సమర్పించబడలేదు.

రాష్ట్రపతిని అందరికంటెముందు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తర్వాత ప్రధానిజవహర్లాల్, ఆ తర్వాత ఢిల్లీ మేయర్ శ్రీమతి అరుణాఆసఫ్ అలీ అభినందించి, పూలమాలాలంకృతునిచేశారు ఢిల్లీలోని జపాన్ రాయబారి భార్య రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాన్ని సమర్పించినది.

తర్వాతరాష్ట్రపతి ప్రభుత్వ సభ్యులను కలిశారు. ఆ తర్వాత అక్కడికి కొంతదూరాన నిల్చుని ఉన్న తమ కుటుంబసభ్యుల క్షేమ సమాచారాన్ని తెలుసుకొని రాష్ట్రపతి ఈసందర్భ కోసం ప్రత్యేకంగా సిద్ధపరచబడిన "పామియానా"కై వెళ్ళారు. అక్కడ భారత ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రాయబారులు పార్లమెంటు సభ్యులు, ఇతరప్రముఖులు రాష్ట్రపతినిఅభినందించారు.

కాని తెల్లని లైట్లతో మెరసిపోతున్న ఈ పామియానాపై ఇసుకు చల్లి చేసిన చిన్నా పెద్దా అనేది కూడా పాటించకుండా అందరినీ కొట్టారు. ఈ కారణం చేత ఆ పామియానాలో హాజరై ఉన్న రాయబారులు, ప్రభుత్వాధికారులు, సైనికాధికారులు సభా మర్యాదలను పాటించటానికి నానా అవస్థ పడవలసి వచ్చింది.

పత్రికా విలేఖరులను పలకరిస్తూ రాష్ట్రపతి జపాన్ నుంచి భారత ప్రజలు నేర్చుకోవలసిన అనేక విషయాలు తమకు కన్పించాయని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "నా పర్యటన ఎంతో ఆనందదాయకంగాను, హృదయాకర్షకంగాను సాగినది. అనేక కొత్త విషయాలు కూడా తెలిసినవి. నేను చాలా చూశాను కాని ఇంకా చూడవలసింది కూడా చాలా ఉంది. ఈ పర్యటనలో నాకు కల్గిన అభిప్రాయాలను సమయం వచ్చినప్పుడు ప్రకటిస్తాను

"మన క్షేమలాభాలకోసం ఆదేశం నుంచి మనం నేర్చుకోగల్గిన విషయాలు చాలా ఉన్నాయి. అక్కడి ప్రజలకు మనమంటే, మన దేశమంటే చాలా మంచిఅభిప్రాయమున్నది వారుచాలా మర్యాదస్తులు, కర్తవ్యశీలురైనవారు."

జపాన్ సార్వభౌమునికి తాము ఆహ్వానం అందజేశామని తెల్పుతూ వారి సమాధానంకోసం వేచి చూడవలసిఉంది అని రాష్ట్రపతి అన్నారు. వెంటనే సమాధానం ఇవ్వాలని నేను బలవంతపెట్టలేదు. వారి వీలునుబట్టి అదూరాలనుబట్టి తగిన కారణం తెలుపవలసి ఉంటుంది అని ఆయన అన్నారు.

తర్వాత రాష్ట్రపతి కన్పు లేని కారులో ఉపరాష్ట్రపతి, ప్రధానితో కలిసి కూర్చుని రాష్ట్రపతి భవనానికివెళ్ళారు. దారిపొడుగునా ప్రజలు ఆయనను హర్షధ్వానాలతో ఆహ్వానించారు.

అక్టోబర్ 7న మచిలీపట్నం వర్తకుల హర్తాళ్

కేంద్ర ప్రభుత్వ ఆహార విధానంపట్ల నిరసన

మచిలీపట్నం, అక్టోబరు 5

ఆంధ్రలో కేంద్ర ప్రభుత్వం ఆహారధాన్యాలను స్వాధీనపరచుకొంటున్నందుకు నిరసనగా అక్టోబర్ 7 వతేదీనాడు హర్తాళ్ చేయాలని నేడిక్కడ జరిగిన ఒక సమావేశంలో వివిధవర్తకసంఘాలు తీర్మానించినవి.

స్థానిక రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఈ సభ విని యోగదారులకు బియ్యం కంట్రోలు రేట్లకు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరినది.

—

మరో జట్టు అరెస్టు

అహమదాబాద్, అక్టోబరు 5

అహమదాబాద్ స్మారక చిహ్నాల సత్యాగ్రహంలో ఈ రోజున కైరా జిల్లా వాస్తవ్యులు 8 మంది పాల్గొన్నారు పోలీసులు వీరినందరినీ అరెస్టు చేశారు.

ప్రేమకోసమై....

జునాగఢ్, అక్టోబర్ 5

తమ "ప్రియురాండ్రను" కలవటానికి గాను జునాగఢ్‌లోని షుకూర్‌బాగ్ జూ లోకి వచ్చిన రెండు మృగరాజులను జూ అధికారులు నిన్న సాయంకాలం వలపన్ని బంధించారు.

గత సెప్టెంబర్‌లో వీరిప్రియురాండ్రు విహారార్థం ఈ జూలోకి వచ్చినప్పుడు జూ అధికారులు వారిని కూడా ఇలాగే మోసగించి పంజరాలలో బంధించారు.

పంజరాలలో బంధించబడి ఉన్న తమ ప్రియురాండ్రను ఓదార్చటానికి గాను ఈ మృగరాజులు దాదాపు ప్రతిరోజు జూకు వచ్చి వెడుతుండేవి. జూ అధికారులు, అటవీ శాఖాధికారులు కలిసి నిన్న సాయంకాలం ఆటోమేటిక్ పంజరాలు పెట్టి వీటిని కూడా బంధించి వేశారు.

చెరలో పడి ఉన్నప్పటికీ ప్రియురాండ్రను కలుసుకునే భాగ్యం కలుగనందుకు ఈ సింహాలకు చెప్పరానంత కోపం వచ్చినది: అందుచేత జూ అధికారులు ఈ సింహాలను చూడటానికి ఇప్పుడు ప్రజలెవ్వరినీ వెళ్ళనివ్వటం లేదు.

విదేశ మారక ద్రవ్యం ఇబ్బందుల నివారణ

అంతర్జాతీయ ద్రవ్యనిధి కృషిగురించి నివేదికలో వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

ప్రపంచ దేశాలు రోజురోజుకీ స్వేచ్ఛా వాణిజ్యంవైపు, సులభమైన కరెన్సీ మారకం పద్ధతులవైపు మొగ్గుతున్నదని నేడిక్కడ విడుదల చేయబడిన, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక నివేదికలో వెల్లడించ బడినది.

గత 12 సంవత్సరాల కృషి సింహావలోకనం చేస్తూ నిధి ఉద్దేశ్యాలు సాధించటానికి జరిగిన కృషి పట్ల సంతృప్తిని ప్రకటించినది. ఈ నిధిలో సభ్యత్వమున్న వివిధ దేశాలు క్రమబద్ధమైన మారకం ఏర్పాట్లు చేసుకొనటం, నిర్బంధాలను తొలగించుకొనటం, పోటీలు వేడి కరెన్సీ విలువను తగ్గించుకొనటం మానివేయటం చెల్లింపుల విషయంలో బహుముఖ పద్ధతులు స్థాపించుకొనటంద్వారా మారకపు రేట్లను స్థిరీకరించటానికి చాలా కృషి చేశాయి. వివిధ కరెన్సీలు సుస్థిరంగా మార్చుకొనటానికి వీలుగా ఈ పద్ధతులు ఇతోధికసహాయాన్ని అందిస్తున్నారు.

విదేశ మారకం విషయంలో శాస్త్రీయంగా ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే వాటిని పరిష్కరించటానికి అంతర్జాతీయ రుణాలు ఇవ్వటంలో తప్పేమీ లేదని నిధి దృఢంగా విశ్వసిస్తున్నది అయితే ప్రస్తుత దశలో ఈ నిధి ఉన్నవనరులు అందుకు సరిపోగలవా అనే అనుమానాన్ని కొందరు వ్యక్తపరుస్తున్నారు. నిధి సభ్యత్వము, ప్రపంచ వాణిజ్యము చాలా పెరిగిపోయినందున తన నిధులను ఈనిధి ఏ మాత్రం సంకోచం లేకుండా నిర్వర్తించగలదని నివేదిక అభిప్రాయపడినది.

చర్చనీయాంశాలు

ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్, గవర్నర్ బోర్డు వార్షిక సమావేశంలో రేపక్కడ ప్రారంభమైనప్పుడు చేకబడిన దేశాల అభివృద్ధికి అభివృద్ధినిధులు సరఫరా చేయాలన్న సమస్యకు ఎంత ప్రాముఖ్యం లభించనున్నదో, ప్రపంచ అవసరాలలో మార్పులురావటం వల్ల సరుకుల ప్రాథమిక ఉత్పత్తిదారు ఎదుర్కొనవలసి వచ్చే కష్టాలను తొలగించాలన్న సమస్యకు కూడా అంతే ప్రాముఖ్యం లభిస్తుంది.

ప్రధాని నెహ్రూ ప్రారంభోపన్యాసం తర్వాత బెల్జియన్ ఆర్థికమంత్రి, ఈ సంవత్సరపు అధ్యక్షుడైన జీన్ మోట్ తన ప్రసంగంలో పై రెండు విషయాలగురించి సుదీర్ఘంగా చర్చిస్తారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ సర్ జాకబ్సన్ లాంఛన ప్రాయ.

(మిగతా 4వ పేజీలో)

విలేఖరుల గోష్ఠిలో ఆర్థిక మంత్రి వెల్లడి

సాంకేతిక, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఎక్కువ సహాయం లభించగలదని సూచన

హైదరాబాద్, అక్టోబర్ 5

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనాల కమిటీ సిఫార్సులు 1958 నవంబర్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తాయి.

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో ఈ కొత్త స్కేళ్ళు అమలుపరచబడతాయి.

ఈ కొత్త వేతనాల స్కేళ్ళను అమలు పరచటంవల్ల రాష్ట్రప్రభుత్వం కదనంగా రెండున్నర కోట్లు ఖర్చు చేయవలసి ఉంటుంది:

ఈవేతనాలకమిటీ అధ్యక్షుడు శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ తమ సిఫార్సులు ప్రభుత్వోద్యోగులందరినిసంతృప్తిపరచగలవన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. సాంకేతికసిబ్బందికి, తక్కువ వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు ఈసిఫార్సులవల్ల ఎక్కువలాభం కల్గుతుంది. ఈసిఫార్సులు అమలుపరచిన తర్వాత ప్రస్తుతమున్న 500 స్కేళ్ళు పోయి 100 స్కేళ్ళుమాత్రమే మిగులుతాయి.

—

అవినీతికి పాల్పడిన ప్రభుత్వోద్యోగులు

1526 మందికి శిక్షలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

అవినీతి చర్యలకు పాల్పడినందుకు గాను గత సంవత్సరంలో కేంద్ర దేశ సహకారాల మంత్రిత్వశాఖ ప్రత్యేక పోలీసు సంస్థవారు 1,526 మంది ప్రభుత్వోద్యోగులపై కేసులు పెట్టారు. వీరిలో 287 మంది గెజిటెడ్ ఆఫీసర్లు కూడా ఉన్నారు.

కోర్టులో వీరికి జరిమానా విధించగా మొత్తం 1,50,000 రూపాయలు వసూలైనవి. ఒక నాన్ గెజిటెడ్ ఉద్యోగికి 10,000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది, ఒక ఉద్యోగికి 5 ఏళ్ళు శిక్ష విధించడం జరిగినది.

సైప్రస్‌లో విధ్వంసక చర్యలు

ఒక బ్రిటిష్ సైనికుడు హతం, నలుగురికి గాయాలు

నికోసియా, అక్టోబర్ 5

సైప్రస్ ద్వీపంలో ఈరోజున అనేక చోట్ల తిరుగుబాటుదారులు బ్రిటిష్ సైనికులపై అకస్మాత్‌దాడులు జరిపి ఒకసైనికునిచంపివేశారు, మరి నల్గురిని తీవ్రంగా గాయపరిచారు.

ముగ్గురు సైనికులు, వారు అరెస్టు చేసిఉంచిన ఒక గ్రీక్ సైప్రియట్ గాయపడినారు. ఆగ్నేయ సైప్రస్‌లో రెండు సైనికటక్కులు ధ్వంసంచేయబడినవి.

తర్వాత ఒకసైనికుడు మరణించాడు.

—

ఐదుగురు బ్రిటిష్ సైనికులు హతం

ఒమాన్ జాతీయ వాదులతో సంఘర్షణ

కైరో, అక్టోబర్ 5

ఒమాన్ జాతీయ వాదులకు బ్రిటిష్ దళాలకు మధ్య జరిగిన సంఘర్షణలో ఐదుగురు బ్రిటిష్ సైనికులు మరణించారని, మరి 10 మంది గాయపడినారని, తర్వాత బ్రిటిష్ దళాలు పారిపోవలసి వచ్చినదని ఇక్కడి ఒమాన్ బ్యూరో నేడు ప్రకటించినది.

వార్సా చర్చలకు పెకింగ్ నుంచి ఉన్నతాధికారి రాక

వార్సా, అక్టోబరు 4

పోలాండ్ పరిస్థితిపై వార్సా, అమెరికా రాయబారుల మధ్య ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సంభాషణలలో నేడు ఉన్నత స్థాయికి చెందిన రాజకీయ వేత్త, ప్రధాని చౌ ఎన్ లై సన్నిహిత చెలికాడు అయిన హువాంగ్ హువా కూడా పాల్గొన్నారని భావించబడుతున్నది.

ఈ చైనీస్ రాజకీయ వేత్త, చైనా రాయబారి సలహాదారుగా వ్యవహరించటానికి పెకింగ్ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

శ్రీ హువా బాడుంగ్ సమావేశంలో చౌ ఎన్ లైకి తోడుగా ఉన్నారు.

—

ఐసెన్‌హోవర్‌పై క్రుశ్చేవ్ విమర్శ

మాస్కో, అక్టోబర్ 5

పోలాండ్ వివాదాన్నిగురించి రష్యాచేసిన ప్రకటనలకు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ బాధ్యతగా అభిప్రాయాన్ని కల్పించాడని రష్యా ప్రధాని నికితాక్రుశ్చేవ్ నేడు ఆరోపించాడు.

టాస్ విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో క్రుశ్చేవ్ పైవిమర్శ చేశాడు.

తాజావార్తలు

హాంగ్ కాంగ్, అక్టోబరు 5

క్విమోయ్, మటూ దీవులపై అగ్నిగోళాల వర్షాన్ని కమ్యూనిస్టుచైనా నేడు ఆపివేసినది.

ఈ దీవులకు సరఫరాలు చేరవేసుకోటానికి కోమింటాంగ్ వారికి అవకాశ మివ్వటానికి గాను వారం రోజులపాటు యుద్ధవిరమణ చేయటానికి చైనా నిర్ణయించినది.

నాగపూర్, అక్టోబరు 5

సెంట్రల్ ప్రావిన్సు, బీరార్ల గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్ టాండన్ ఈ రోజు మధ్యాహ్నం 8 దినపట్టాల ధర్మం చెందారు

ఆహార సత్యాగ్రహం విరమణ

ఉత్తర ప్రదేశ్ జనసంఘ కార్యవర్గ నిర్ణయం

లక్నో, అక్టోబర్ 5

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ఆహార విధానం పట్ల నిరసనగా గత 24 రోజుల నుంచిసాగిస్తున్న ఆహారసత్యాగ్రహాన్ని విరమించటానికి రాష్ట్ర భారతీయ జనసంఘం కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా నిర్ణయించినది.

—

అహమదాబాద్ పట్టణంలో 2 గంటల కర్ఫ్యూ

అహమదాబాద్, అక్టోబరు

రేపు ఉదయం 7 గంటల నుంచి రెండు గంటలసేపు ఇక్కడి కాంగ్రెసు భవనం చుట్టూ మూడు ఫర్లాంగుల విస్తీర్ణంలో కర్ఫ్యూ విధించబడగలదని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

—

నాగపూర్, అక్టోబరు 5

సెంట్రల్ ప్రావిన్సు, బీరార్ల గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్ టాండన్ ఈ రోజు మధ్యాహ్నం 8 దినపట్టాల ధర్మం చెందారు

బాణాసంచా పేలి ఇద్దరి మరణం

విజయవాడవద్ద దుస్సంఘటన

విజయవాడ, అక్టోబర్ 5

విజయవాడ పట్టణ పరిసర ప్రాంతాలలోని హనుమాన్ పేటలో ఈరోజు ఉదయం ఒక గుడిసెలో బాణాసంచా పేలి ఇద్దరు వ్యక్తులు మరణించటము, మరి ఇద్దరు తీవ్రంగా గాయపడటము జరిగినది.

రానున్న దీపావళి పండుగకోసం ఇద్దరు వ్యక్తులు ఆ గుడిసెలో బాణాసంచా తయారుచేస్తున్నారట. బాణాసంచా పేలినది. వారిద్దరు వెంటనే మరణించారు. ఈ పేలుడులో గుడిసె కప్పు భాగం కొంత ఎగిరిపోయింది ఇంటి యజమానికి, చనిపోయిన ఇద్దరు వ్యక్తులలో ఒకని భార్యకు తీవ్రంగా గాయాలుతగిలినవి. వారిద్దరినీ ఆస్పత్రిలో చేర్చారు.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

"వార్సా చర్చలకు వెంటనే స్వస్తి చెప్పాలి"

కమ్యూనిస్టులతో చర్చలు నిరర్థకమని చాంగ్ కైషేక్ ప్రకటన

లండన్, అక్టోబర్ 5

పోలాండ్ పరిస్థితిపై వార్సాలో కమ్యూనిస్టుచైనా రాయబారితో, అమెరికన్ రాయబారి జరుపుతున్న సంభాషణలు వెంటనే మానివేయాలని కోమింటాంగ్ చైనా అధ్యక్షుడు జనరలిస్మిమో చాంగ్ కైషేక్ కోరినట్లు సండే టైమ్స్ నేడు వ్రాసినది.

కమ్యూనిస్టులు బహుళ క్విమోయ్ ఉన్నాయనికూడా ఆయన ప్రకటించారు. ఈసమస్యపట్ల అమెరికా విధానంలో పెద్దమార్పేమీరాదని విశ్వాసాన్ని ప్రకటించారు.

కమ్యూనిస్టులతో చర్చలు నిరర్థకమనికూడా ఆయనఅన్నారు.

తీరదీవులను నిర్వీర్యీకరించాలన్న ప్రతిపాదనతో తాను ఏకీభవించాలనని ఆయనఅన్నారు. తమసేనలు ఒంటరిగానైనా యుద్ధంచేయటానికి సిద్ధంగా ఉన్నవని ఆయన ప్రకటించారు.

ఘనా ఆర్థిక మంత్రి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

ద్రవ్యనిధి సమావేశంలో పాల్గొనటానికి గాను ఘనా ఆర్థిక మంత్రి నేడు సాయంకాలం ఢిల్లీకి వచ్చారు.

సందర్భంగా అమ్మకం
నేటి నుంచి అక్టోబర్ 22 దసరా వరకు
రజితోత్సవ
శుభ సందర్భంలో నేటి నుంచి ప్రవేశపెట్టబడిన మా కొత్త స్కీము వలన 22½% మిగుల్చుకోండి
అత్యద్భుతమైన బేరం
ఇంతవరకు ప్రవేశపెట్టబడలేదు
10 % క్యాష్ డిస్కౌంట్
మరియు
12½ % బహుమతి పార్శిల్స్

సీలు వేసిన ఈ పార్శిల్స్ లో స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు పనికివచ్చే అన్నిరకాల వస్తువులు ఉంటాయి మీ ఇష్టమైనవారి ఎదుట తెరవడానికి వాటిని ఆనందంగా ఇంటికి తీసుకువెళ్లండి...
రు 25/-, ఆ పైన ఉండే మొత్తాల క్యాష్ మెమోలకు ప్రతిదానికి బహుమతి పంచిపెట్టబడుతుంది
* గమనిక: బిస్కీ గడ్డలు, అల్లిక వూలు, లిఖర్లీ, బ్లూ స్టార్ దుస్తులకు ఈ బహుమతులు లేవు.
* ఈ బహుమతి పార్శిళ్ళు ఒకరికి మరొకరు మార్చుకోరాదు.
* ఈఅమ్మకం జరిగే రోజులలో అరువులేదు

బుల్ చంద్ అండ్ కో
"సిల్కు ప్యాలెస్" ఆబిడ్ రోడ్, హైదరాబాద్
ఫోన్ నెం: 4233
(Khan & Sons)

సౌకర్యంగా ఉండే ఆధునిక ఏర్పాట్లు
గ్రీన్ హోటల్
మార్కెట్ రోడ్, సికింద్రాబాద్
(బోర్డింగు—లాడ్జింగు)
ఫోన్: 6982
ధారాళంగా గాలివచ్చే విశాలమైన గదులు, ఆరోగ్యమైన వసతి సౌకర్యాలు, సరసమైన ఛార్జీలు, బిర్యాని, శాకాహార, మాంసాహార కూరలు మొదలైన పదార్థాలతో రుచికరమైన భోజనం
GREEN HOTEL
BOARDING & LODGING
MARKET ROAD Phone No. 6982 SECUNDERABAD.

భారత దేశం: ప్రపంచ బ్యాంకు

(భారత రాజధానిలో అక్టోబర్ 6వతేదీన ప్రపంచ దివ్యనిధి సమావేశం జరుగుతున్నది. ఆ సందర్భంగా ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం. — సం.)

ప్రపంచ బ్యాంకులో 67 దేశాలు సభ్యత్వం వహిస్తున్నాయి. కాని ఆ బ్యాంకుకు ఇండియాతో ఉన్నంత గాఢమైన సంబంధం మరే యితర దేశంలోను లేదని చెప్పవచ్చును. ప్రస్తుతం ఆగస్టులో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుల అంతర్జాతీయ ఆర్థిక సంభాషణలు జరిగాయి ఆ సమావేశంలో ఇండియాకు ప్రత్యేకమైన సంతకంలో ద్వితీయ పర్యాణాళిక నిర్వహణకు కావలసిన విదేశీ ద్రవ్యాన్ని సమకూర్చడానికి మార్గాలు అన్వేషించడం అయింది. కొద్దిరోజుల అనంతరం ప్రపంచబ్యాంకు ఇండియాకు 10 కోట్ల డాలరు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించింది. ఇందులో 8 కోట్ల 50 లక్షల డాలర్లు భారతీయ రైల్వేలకు రుణంగా మంజూరు చేయడం అయింది ప్రపంచ బ్యాంకు ఇంతవరకు ఇండియాలో ప్రైవేటు రంగంలోని 7 ప్రాజెక్టులకు, పబ్లిక్ రంగంలోని 18 ప్రాజెక్టులకు కలిపి మొత్తం 51 కోట్ల డాలర్లు అప్పు పెట్టింది. ప్రపంచ బ్యాంకు మరే దేశంలోనూ యింత పెట్టుబడి పెట్టలేదు. ప్రైవేటు రంగంలోని ప్రాజెక్టులకు యిచ్చిన రుణాలన్నిటికీ ఇండియా ప్రభుత్వం పూచీ పడింది. బ్యాంకు ఇండియాకు తొలి పర్యాణాళిక ప్రారంభం కాక పూర్వమే అనగా 1949 లోనే మొదటి పారి రుణం యిచ్చింది అది లగాయతు ప్రపంచ బ్యాంకు రెండు పర్యాణాళికలలోని ప్రాజెక్టులకు, ముఖ్యంగా రెండో పర్యాణాళికలోని ప్రధాన పథకాలకు ఎంతైనా సహాయం చేస్తూ వచ్చింది. ఈ సంస్థ సహాయంతో నిర్వహించిన ప్రాజెక్టుల వల్ల ఇండియా ఆర్థిక వ్యవస్థ చాలా బలపడింది, ఉదాహరణకు ప్రపంచ బ్యాంకు సహాయం వల్ల, దేశంలో అదనంగా రాలక్షలకు పైగా కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఏర్పడింది 10,25,000 ఎకరాల వ్యవసాయభూమి అభివృద్ధి చెందింది అనగా 10లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు ఏర్పడ్డాయి, ఇందువల్ల సాలీనా మొత్తం 7,50,000 టన్నుల వరి, గోధుమ అధికంగా పండుతాయి. అదనంగా 11,24,000 టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే కారాగారాలు లేచాయి 1953 లో ఇండియా అంతటా కలిపి మొత్తం ఎంత ఉక్కు ఉత్పత్తి అయిందో, అంత ఉక్కు అదనంగా ఉత్పత్తి అవుతోందన్న మాట. పోతే యింకా రైల్వేలకు ఎన్నో కొత్త యంత్రాలు పరికరాలు లభించాయి. ప్రపంచ బ్యాంకు సహాయంతో కొత్త గా వేసిన, లేదా అభివృద్ధి చేసిన రైలు మార్గాల పొడవు 10 వేల మైళ్ళు ప్రభుత్వము, యితర భారతీయ రుణగ్రహీతలు ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన సొమ్ముతోనే యింతవరకు 24 కోట్ల డాలర్లసొమ్మును వాడుకున్నారు 2 కోట్ల 70 లక్షల డాలర్ల రుణం తీర్చి వేయడం అయింది. భోపాలులో తుంగ మొలచిన భూములను ట్రాక్టర్లతో దున్ని సాగుకు లాయకీ చెయ్యడానికి 70 లక్షల డాలర్ల రుణం మంజూరు చేయబడింది, ఈ రుణాన్ని గూడా పూర్తిగా తీర్చి వేయటం అయింది.

ప్రపంచ బ్యాంకు మూలంగా ఇతర పెట్టుబడిదారులు కూడా ఇండియాలో పెట్టుబళ్ళు పెట్టడము విషయంలో ఆసక్తి వహిస్తున్నారు, 1957 మార్చిలో ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ప్రపంచ బ్యాంకు వద్దనుంచి తీసుకొన్న రుణం కాక, దానితో పాటు ప్రైవేటు అమెరికన్ బ్యాంకులనుంచి 1 కోటి 10 లక్షల డాలర్ల రుణం పుచ్చుకున్నది అమెరికా పెట్టుబడి మార్కెటులో భారతీయులు తమకు కామై ప్రవేశించడం ఇదే ప్రథమం. అదే సంవత్సరం నవంబరులో 3 అమెరికా, కెనడా, ప్రైవేటు బ్యాంకులు, ప్రపంచబ్యాంకు కలిసి టాటా ఇనుము ఉక్కు కంపెనీకి కొంత అప్పు పెట్టాయి అందులో ఆ ప్రైవేటు బ్యాంకులు పెట్టిన అప్పు 1 కోటి 50 లక్షల డాలర్లు. ప్రపంచ బ్యాంకు రుణంలో ప్రైవేటు బ్యాంకులు ఇంత పెద్ద ఎత్తున పాల్గొనడం ఇదే ప్రథమం అమెరికా, కెనడా. యూరప్‌లోని పెట్టుబడిదార్లు ప్రపంచబ్యాంకుద్వారా ఇండియాలో 4 కోట్లకు పైగా డాలర్లు పెట్టుబడి పెట్టారు.

ప్రపంచ బ్యాంకు ఇండియాతో ఇంత గాఢమైన సంబంధం ఉంది, గనుక అనేక విషయాలను గురించి ఉభయ పక్షాల మధ్య ఆదపాదడపా సంప్రతింపులు జరుగుతూ ఉండడం సహజం బ్యాంకు శాలూకు సాంకేతిక నిపుణులు ఇండియాకు వచ్చి కొత్త రుణాలను గూర్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తు ఉంటారు. బ్యాంకు సహాయంతో ప్రారంభించబడిన ప్రాజెక్టులు పురోగతిని అతి పాదడపా తనిఖీ చేస్తు ఉంటారు. బ్యాంకు ఇంతవరకు ఇండియాకు 20 రుణాలు ఇచ్చి ఉన్నందువల్ల ఇట్టి సంప్రతింపులు తరుచుగానే జరుగుతూ వుంటాయి బ్యాంకు శాలూకు అర్థిక వేత్తలు గూడా అప్పుడప్పుడు ఇండియాకువచ్చి ఇండియా ఆర్థిక సమస్యలను అవగాహన చేసుకుంటూ ఉంటారు అంతేకాక బ్యాంకు తన ప్రతినిధిని ఒకర్ని న్యూఢిల్లీలో నియమించింది.

ఆసియాలో ప్రపంచ బ్యాంకు నుండి ఆర్థిక సహాయం పొందిన మొదటి దేశం ఇండియాయే, భారతీయ రైల్వేలు, కెనడా అమెరికాల నుండి కొన్నివందల రైలింజన్లను దిగుమతి చేసుకోడానికి వీలుగా బ్యాంకు 1949లో ఇండియాకు ప్రథమ పర్యాయంగా 8 కోట్ల 80లక్షల డాలర్ల రుణం యిచ్చింది. ఆ రుణం యిచ్చినప్పుడు, రైల్వేలలో రద్దీ ఎక్కువగా ఉండేది, రైల్వేలు రవాణా నిమిత్తం అందజేయబడిన సరుకులు వాగ్దానం మూడు వంతులు మాత్రమే రవాణా చెయ్య గలిగేవి. కాని బ్యాంకు చేసిన ఆర్థిక సహాయం ధర్మమా అని యీ రద్దీ కాస్తాలోకంగా తొలిగిపోయింది. అయితే దరిమిలాను ఉత్పత్తి, వ్యాపారం పెరిగిన ఫలితంగా రైల్వేలపై ఒత్తిడి మళ్లీ ఎక్కువైంది. అందువల్ల ద్వితీయ ప్రణాళిక కాలంలోకొత్త రైలింజన్లు, వాగన్లు, మొదలైన పరికరాలను కొనుక్కొనే నిమిత్తం బ్యాంకు ఆయా కరెన్సీలలో 17 కోట్ల 50 లక్షలడాలర్ల సొమ్మును అప్పుగా మంజూరు చేసింది ఈ సహాయం వల్ల ప్రయాణీకుల రవాణా 1/3 వంతు, సరుకు రవాణా 1/2 వంతు పెంచడానికి అవకాశమేర్పడింది.

ఇతర రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి కూడా బ్యాంకు తోడ్పడింది; కలకత్తా, మద్రాసు రేవులలో. రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి 4 కోట్ల 80 లక్షల డాలర్లు కొత్త విమానాల కొనుగోలు నిమిత్తం ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు 5రి లక్షల డాలర్లు రుణం యిచ్చింది,

దామోదరలోయ వ్యావసాయిక పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కూడా బ్యాంకు చాలా శ్రద్ధ వహిస్తోంది, మీరూరులో బొగ్గారో వద్ద కావలసిన విద్యుత్తు యంత్రాగారాన్ని నిర్మించేందుకు ప్రపంచ బ్యాంకు 1950 లో 185 లక్షల డాలర్లు అప్పిచ్చింది. అంతేకాక నీటి పారుదల వరద నిరోధక పథకాలకు గాను 1958 లో దామోదరలోయ కార్పొరేషనుకు 195 లక్షల డాలర్లు ఋణం యిచ్చింది, ఈ పథకాలన్నీ యిప్పుడు పూర్తి అయి, లోయలోని దిగువ భాగానికి వరదలను నుంచి రక్షణ ఏర్పడింది దామోదర లోయలో పరిశ్రమలకు ఇతోధికంగా విద్యుత్తు సరఫరా చేయడానికి వీలుగా ప్రపంచ బ్యాంకు ఇటీవల మరో 250లక్షల డాలర్లు రుణంగా యిచ్చింది. దామోదర లోయలో ఉక్కు ఉత్పత్తి గూడా బ్యాంకు చాలా సొమ్ము అప్పుపెట్టింది, ద్వితీయ పర్యాణాళికద్వారా సాధించదలచిన ఉక్కు ఉత్పత్తి పెరుగుదలలో భారతీయ ఇనుము ఉక్కు కంపెనీ టాటా యినుము ఉక్కు కంపెనీ కలిసి సగానికి పైగా సాధిస్తాయి ప్రపంచ బ్యాంకుభారతీయ యినుము ఉక్కుకంపెనీకి 5½ లక్షల డాలర్లు టాటాఇనుము ఉక్కు కంపెనీకి 1075 లక్షల డాలర్లు అయాకరెన్సీలలో అప్పు పెట్టింది. బొంబాయి ప్రాంతం పారిశ్రామికాభివృద్ధికి గూడా బ్యాంకు కృషి చేస్తోంది 16 కోటి డాలర్లు రుణం యిచ్చి పారిశ్రామిక పరపతి పెట్టుబడి కార్పొరేషను నెలకొల్పడానికి బ్యాంకు తోడ్పడింది. ఈ కార్పొరేషను ప్రధాన కార్యాలయం బొంబాయిలో ఉంది. 1954లో బ్యాంకు వద్ద రుణం పుచ్చుకొని టాటా కంపెనీలు బొంబాయి వద్ద ఒక కావిద్యుత్కేంద్రాన్ని నెలకొల్పాయి, నిరుడు పుచ్చుకొన్న మరో రుణంతో దానినిప్పుడు అభివృద్ధి పరుస్తున్నాయి.

భారత రైల్వేలకు ప్రపంచబ్యాంకు సహాయం

శ్రీ పి. సి. ముఖర్జీ రైల్వేబోర్డు అధ్యక్షుడు

అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంకునుంచి భారత రైల్వేలకు మొదటిసారిగా 1949లో అప్పుపుట్టింది. అలా వచ్చిన 8 కోట్ల 80 లక్షల డాలర్లతో రైలింజన్లను ఖరీదు చేయడానికి వినియోగించారు, రెండవ పంచవర్ష ప్రణాళికకు ప్రపంచబ్యాంకు నుంచి అప్పు తెచ్చుకోవాలన్న ఎత్తుడి 1956 సంవత్సరారంభంలో వచ్చింది. అతరువాత, సీనియర్ రైల్వే ఉద్యోగులూ, ప్రపంచబ్యాంక్ ప్రతినిధులు వాషింగటన్‌లో సాంకేతిక చర్చలు జరిపారు తదనంతరం, ప్రపంచ బ్యాంకుకు చెందిన సాంకేతిక ప్రతినిధి వర్గం ప్రత్యక్ష పరిశీలన నిమిత్తం భారతదేశానికి వచ్చారు. తుది సంప్రతింపుల పర్యవసానంగా 1957 జూన్‌లో భారత రైల్వేలకు రెండోమారి కోట్ల డాలర్లు అప్పు మంజూరు చేశారు.

రైలు మార్గాల సరుకులు, రైలింజన్లలో (ఎలక్ట్రిక్, డీసెల్, కొన్ని అవిరి యింజన్లూ) వాగన్లూ, ఎలక్ట్రిక్ మల్టిపుల్ కోచిలు వీటిని ఖరీదు చేసేందుకు యీ రెండోకోట్ల డాలర్ల అప్పునూ వినియోగించారు, ఆస్ట్రియా బెల్జియం, జర్మనీ, ఇటలీ, జపాను యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్ యుగోస్లేవియా దేశాలు మనకు వీటిని సరఫరా చేశాయి.

రైల్వేల విద్యుచ్ఛక్తీకరణ పథకాల నిర్వహణ నిమిత్తమూ, రైలుపెట్టెలను రైలుమార్గాలకు అవసరమైన సరుకులూ ఖరీదుచేసుకునేందుకూ అయ్యే ఖర్చు నిమిత్తం 1959 మార్చివరకూ ప్రపంచబ్యాంకు 7 కోట్ల 50 లక్షల డాలర్లు మరొక ఋణాన్ని కూడా మంజూరుచేసింది.

ప్రపంచ బ్యాంకు ఒక సమగ్రమైన పద్ధతి ప్రకారం తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది, వివిధ దేశీయులైన బ్యాంకు ఉద్యోగులు పూర్తి వ్యాపార పరిశీలని ప్రదర్శిస్తూ, సర్వవిధాల సహాయపడుతున్నారు.

భారత దేశంలో లభించని సాధనసామగ్రులను తెప్పించుకునేందుకు భారత రైల్వేలు ప్రపంచ దేశాలన్నిటి నుంచీ బెండర్లు పిలుస్తూ, లాభసాటిగా ఉన్న బెండరును ఆమోదిస్తుంది. ఈ పద్ధతిని బ్యాంకు నిబంధనల కనుగుణ్యంగానే వుండడం వల్ల నిధులు లభిస్తాయి,

మన విదేశమారక ద్రవ్యం అవసరాలలో చాలా భాగాన్ని ప్రపంచబ్యాంకు అప్పు రూపంలో ఉపయోగిస్తున్నందుకు వారికి మనం కృతజ్ఞులం. ప్రపంచ బ్యాంకు వార్షిక మహాసభ ఈ పేడాది న్యూఢిల్లీలో జరగడం ముదావహం, ఈ మహాసభ ప్రతినిధులు తీరిక చూసుకుని మా రైల్వేలలో కొంత భాగాన్నయినా సందర్శిస్తారని మా ఆశ.

ఫిలిం ఫెడరేషన్ సభ్యులకు కేస్కర్ విందు

బొంబాయి, అక్టోబరు 4

కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ కేంద్రీయ భారత్ ఫిలిమ్ ఫెడరేషన్ అధ్యక్షులకి, సభ్యులకు విందు చేశారు.

భారత దేశంలో గ్రామదాన, సమాజ వికాస కార్యక్రమాల పురోభివృద్ధి

ప్రజా స్వామిక పద్ధతి క్రింద ప్రణాళికా బద్ధమైన పురోభివృద్ధి కృషిని సమగ్రమైన స్థాయిలో ప్రయోగాత్మకంగా నిర్వహించ తలపెట్టిన దేశం ప్రపంచ మంతటిలోకి భారత దేశం ఒకటే సోవియట్ యూనియన్‌లోనూ చైనా తూర్పు యూరప్ దేశాలలోనూ ఇంత వరకు సర్వోత్తోముఖ అభివృద్ధి ప్రణాళికలు అమలులో ఉన్నాయి కాని సోవియట్ యూనియన్‌లోని ప్రజాస్వామిక దేశాలలో అభివృద్ధి అడపా దడపా సాగుతున్నది గాని సమగ్ర స్థాయిలో లేదు. చైనా కూడా సోవియట్ యూనియన్ పద్ధతిలో సమగ్రమైన ఆర్థిక ప్లానింగు కార్యక్రమాన్ని ఇప్పుడే ప్రారంభించింది. అమెరికా పెసిడెంటు రూజ్‌వెల్టు ఆర్థిక మాంద్యం ఏర్పడిన ఫలితంగా సంభవించిన ఆర్థిక ప్రతిష్టంభనను తొలగించడానికి జాతీయ పునరుద్ధరణ చట్టం రూపంలో అనేక తీవ్రమైన చర్యలను అమలు జరిపారు యునైటెడ్ కింగ్‌డమ్‌లో లాయిడ్ జార్జి రిడ్జి సాంఘిక భద్రతకు ఒక ప్రణాళికను రూపొందించారు. పార్లమెంటరీ ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద సమగ్రమైన అభివృద్ధి కృషిని ప్రణాళికా బద్ధంగా, ప్రయోగాత్మకంగా, అమలు జరపడానికి ముందు కారణీభూతం భారతదేశమే,

ఈ ఉద్యమం ప్రభావం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద అమలు జరుగుతున్న సమాజ వికాస కార్యక్రమంపై స్ఫురించింది ప్రామదాన, సమాజ వికాస కార్యక్రమాల తీర్మానాలు, సమన్వయాలు, తర్వాతలు అమలు జరుగుతున్నాయి గ్రామదానోద్యమం యొక్క జాతీయ ప్రాముఖ్యతను సమాజ వికాస మంత్రిత్వ శాఖలు ఆమోదించి భారత దేశంలో గ్రామజీవితాన్ని సహకార సమిష్టి పద్ధతులలో పునర్వ్యవస్థీకరించడానికి భూదాన, గ్రామదాన కార్యకర్తల సహకారాన్ని సాధించడానికి శాయశక్తులా కృషి జరుగుతున్నది,

స్వయం సహాయంవిషయంలో ప్రణాళికలో అంతర్గతంగా పుట్టు శక్తి సామర్థ్యాలను సక్రమంగా వినియోగించుకోగలిగి నప్పుడే, ప్రజాస్వామిక వ్యవస్థ కింద ప్లానింగు కృషి జయప్రదం కాగలదన్న సత్యాన్ని అందరూ గుర్తించారు. ప్రతి మారుమూల గ్రామంలోని ప్రజల యొక్క చొరవను, శక్తిసామర్థ్యాలను అభివృద్ధి చేయకపోతే జాతీయ ప్రణాళిక క్రింద గల వివిధ ప్రాజెక్టులను పథకాలను అమలు పరచడం సాధ్యం కాదు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ప్రజా స్వామిక దేశంలో ఆర్థిక, ప్లానింగు కృషి విజయవంతం కావాలంటే వీలైనంత విస్తృతంగా వికేంద్రీకరణ జరగాలి. గ్రామ సంఘాలు, గ్రామ పంచాయతీలు, ప్రణాళిక లరచనకూ, పరిపాలనా నిర్వహణకూ ప్రాతిపదిక యూనిటు కావాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. ఆర్థిక, రాజకీయ అధికారాలను స్వయం పరిపాలన, స్వయం పోషకమూ అయిన గ్రామ సంఘాల రూపంలో వికేంద్రీకరించడానికి ఆచార్యభావే గ్రామదానోద్యమం విశేషంగా తోడ్పడింది అంటే ప్రతి గ్రామ సంఘం మిగతా దేశంలో ఎట్టి సంబంధం లేకుండా ప్రత్యేక రిపబ్లిక్‌గా ఉంటుందని అర్థం కాదు, జాతియొక్క భౌతిక, ఆర్థిక సంపదను పూర్తిగా వినియోగించుకోడానికి గ్రామ ప్రజలందరూ వివిధ స్థాయిలలో పరస్పరం సహకరించి కృషి చేయాలి. చిన్న గ్రామ సంఘాలు తమ తక్షణం అవసరాలను తీర్చుకోడానికి పాలకశాఖపై ఎక్కువగా ఆధారపడకుండానే ప్రణాళికలను రూపొందించుకోడానికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలి.

భారతదేశంలో సమాజ వికాసకార్యక్రమం మొదట్లో ప్రజలు పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమంగా ప్రారంభమైనది. ఇప్పుడది ప్రభుత్వం పాల్గొనే ప్రజా కార్యక్రమంగా మారినది. ప్రభుత్వం ప్రజలకు సహాయ చేయడం, సలహా యివ్వడం మాత్రం చేస్తుంది. ప్రణాళిక మాత్రం ప్రజల శ్రేయస్సుకు, ప్రజల కోసం ప్రజలచేత రూపొందేదిగా ఉండాలి,

ఆచార్య వినోబాభావే యిప్పటి వరకూ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలోను 5,000 గ్రామదానాలను స్వీకరించారు, అనేక చోట్ల అఖిల భారత సర్వ సేవా సంఘంవారు తీవ్రతరమైన, నిర్మాణాత్మకమైన కృషిని కొనసాగిస్తున్నారు సమాజ వికాస మంత్రిత్వ శాఖ కూడా గ్రామదాన పథకాలతో పూర్తిగా సహకరిస్తున్నది. భారత దేశంలోని అన్ని రాజకీయ పక్షాలూ విప్లవాత్మకమైన ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి ప్రతిజ్ఞ తీసుకున్నారు. గ్రామదాన, సమాజ, వికాస కార్యక్రమాలు మన దేశానికి సస్యశ్యామలను చేకూర్చడమే కాక ప్రపంచంలోని యితర దేశాలకు కొత్త మార్గాన్ని చూపగలవని ఆశిస్తున్నాయి.

—:రచన:—

శ్రీ శ్రీమన్నారాయణ్, ప్రణాళికా రచనా సంఘ సభ్యులు

భారత దేశం తొలి పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలు విజయవంతంగా సాధించబడ్డాయి. కొన్ని సందర్భాలలో జరిగిన కృషి లక్ష్యాలను మించింది ఇప్పుడు మనం ద్వితీయ ప్రణాళికమధ్య కాలంలో ఉన్నాము, దీనిని కూడా విజయవంతంగా అమలు జరపడానికి కృషి చేస్తున్నాము అయితే మార్గమధ్యంలో మనకు అనేక అడ్డంకులు ఎదురైనవి. ఆర్థిక ప్లానింగు విషయంలో యీ ఇబ్బందులు సహజమే. వీటన్నింటినీ ధైర్యంతో ఎదుర్కొని, వాటిని అధిగమించాలి

నిర్మాణ, కార్యక్రమ రంగంలో మహాత్మాగాంధి శిష్యులలో అగ్రగణ్యుడైన ఆచార్య వినోబా భావే 7 సంవత్సరాలక్రిందట తమ భూదానోద్యమాన్ని ప్రారంభించారు, ఆయన ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి పాదయాత్రలు జరిపి యీ వీడు సంవత్సరాలకాలంలోను 45 లక్షల ఎకరాలను సేకరించారు, ప్రజలు స్వచ్ఛందంగానే ఆ భూమి అయనకు దానంచేశారు. గాని ఎట్టి బలవంతం మూలా కాదు.

భూదానోద్యమం యిప్పుడు గ్రామదానోద్యమ మనే కొత్త దశను అందుకున్నది. గ్రామదానోద్యమంకింద గ్రామప్రజలు భూములను యితర సాధన సంపత్తిని సమీకరించి, సంఘం యొక్క ఆర్థిక, సాంఘిక విద్యా సాంస్కృతిక అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తారు, వ్యక్తిగత యాజమాన్యం స్థానంలో ఉమ్మడియాజమాన్యం ఏర్పడ పెట్టబడింది, ఇలాగ గ్రామదానంగా వచ్చిన గ్రామంలోని భూమి అంతా ఒకే ఒక పెద్ద యూనిట్‌గా వుంటుందనుకోకూడదు, ఆ భూమిని ఆర్థిక ప్రయోజనం గల చిన్న చిన్న ఖండాలుగా విభజించి, గ్రామంలోని వివిధ కుటుంబాల వారికి తీవ్రతర సాగు అభివృద్ధి కృషికి అప్పగించవచ్చును. ఈ కుటుంబాలకు ఇచ్చిన ఆ చిన్న చిన్న ఖండాలలో సహకార పద్ధతులను ప్రవేశ పెట్టవలసి వున్నది, గ్రామదానోద్యమం పూర్తిగా స్వయం సమైన దేగాని యిందులో బలవంతమనేది ఉండదు, గ్రామప్రజలు తమ శాఖల మీద నిలబడి, స్వయం సహాయంద్వారా ఆత్మస్థైర్యం, సమైక్య కృషి ద్వారా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షే యీ కార్యక్రమంలో వ్యక్తమౌతున్నది ఆచార్య వినోబా భావే ప్రారంభించిన ఈ ఉద్యమం ప్రభావం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద అమలు జరుగుతున్న సమాజ వికాస కార్యక్రమంపై స్ఫురించింది గ్రామదాన, సమాజ వికాస కార్యక్రమాల తీర్మానాలు, తర్వాతలు అమలు జరుగుతున్నాయి గ్రామదానోద్యమం యొక్క జాతీయ ప్రాముఖ్యతను సమాజ వికాస మంత్రిత్వ శాఖలు ఆమోదించి భారత దేశంలో గ్రామజీవితాన్ని సహకార సమిష్టి పద్ధతులలో పునర్వ్యవస్థీకరించడానికి భూదాన, గ్రామదాన కార్యకర్తల సహకారాన్ని సాధించడానికి శాయశక్తులా కృషి జరుగుతున్నది,

స్వయం సహాయంవిషయంలో ప్రణాళికలో అంతర్గతంగా పుట్టు శక్తి సామర్థ్యాలను సక్రమంగా వినియోగించుకోగలిగి నప్పుడే, ప్రజాస్వామిక వ్యవస్థ కింద ప్లానింగు కృషి జయప్రదం కాగలదన్న సత్యాన్ని అందరూ గుర్తించారు. ప్రతి మారుమూల గ్రామంలోని ప్రజల యొక్క చొరవను, శక్తిసామర్థ్యాలను అభివృద్ధి చేయకపోతే జాతీయ ప్రణాళిక క్రింద గల వివిధ ప్రాజెక్టులను పథకాలను అమలు పరచడం సాధ్యం కాదు. ఒక్క ముక్కలో చెప్పాలంటే

ఏ. ఐ. సి. సి. సమావేశపు ఏర్పాట్లు

పత్రికా విలేఖరులకు శ్రీ పి. రంగారెడ్డిగారి వివరణ

హైదరాబాదు, అక్టోబరు 5

ఇవటి కొద్దిరోజులలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి సంబంధించిన యేర్పాట్లన్నీ అతి చురుకుగా సాగుతున్నాయి. పై సమావేశం జరుగనున్న ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ప్రతినిధులు ప్రేక్షకులు కూర్చొనటానికి వీలుగా పందిళ్ళు, ప్రముఖులకు ఆసనాలు యేర్పాటు చేసే వేదికలు చాల వరకు తయారయినాయి.

ఇంతవరకు జరిగిన యేర్పాట్లను గురించి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులూ, ఆహ్వాన సంఘాధ్యక్షులూ అయిన శ్రీ పి. రంగారెడ్డిగారు యీ రోజున పత్రికా విలేఖరులకు విపులంగా తెలియ పరిచారు.

వేదిక నిర్మించటానికి 15000 రూపాయలవుతోందని, ఆ వేదికమీద 100 మంది కూర్చొనటానికి అవకాశం ఉంటుందని తెలుస్తోంది, ఆ వేదికకు ఇరువంకలా ప్రముఖులు ఉపన్యసించటానికి వీలుగా రెండు ఉపవేదికలూ, విశ్రాంతి తీసుకోవటానికి అనువుగా రెండు గదులూ నిర్మించబడుతున్నాయి.

ఎగ్జిబిషన్ క్లబ్ భవనాన్ని అనుకుని వేదిక ఉంటుంది, ఆ భవనంలో ఒక పెద్ద హాలూ, విశ్రాంతి స్థలమూ ఉంటాయి,

వేదికకు మూడు పక్కల, పెద్దలు వస్తూ పోతూ ఉండటానికి వీలుగా వసారాలుంటాయి. వేదికకు యెదురుగుండా ఉండే ప్రతినిధుల పందిరిలో 500 మంది కూర్చోవటానికి వీలుంటుంది. ప్రతినిధులుండే పందిరికి చెరోక వంకా, పత్రికా విలేఖరులకూ, ప్రముఖాతిథులకూ(ఎక్షమదిక్కు) ఆహ్వానసంఘ సభ్యులకు(కుడిదిక్కున) సమరి రెండు పందిళ్ళు ఉంటాయి, వీటిలో తేలిగ్గా వేయిమంది కూర్చోవచ్చు.

ప్రతినిధుల పందిరికి వెనుక ప్రేక్షకుల పందిరి ఉంటుంది, దాని వైశాల్యం 80 వేల చదరపు అడుగులు, అందులో 20 వేల మంది హాయిగా ఆసీనులు కావచ్చును, ఆ పందిరికి వెనుక మరొక 60వేల మంది ప్రేక్షకులు చేరటానికి వీలైనంత విశాల స్థలం వదిలివేయ బడి ఉంటుంది.

ప్రేక్షకుల పందిరి 4 భాగాలుగా విభజింపబడుతుంది, 25 రూపాయలు, 10 రూపాయలు 5 రూపాయలు ఒక రూపాయి టికెట్లు తీసుకున్నవారికి ఆయా భాగాలు ప్రత్యేకింపబడతాయి.

స్త్రీలకు ప్రత్యేక స్థలం యేర్పాటు చేయబడుతుంది.

పత్రికా విలేఖరుల పందిరికి కొద్ది దూరంలో, సమావేశ స్థలానికి దగ్గరగా టెలిఫోన్‌లు అమర్చబడిన "బూత్సు విలేఖరుల కొరకు యేర్పాటు చేయబడతాయి. పత్రికా విలేఖరులకు కేటాయించబడిన స్థలంలో 150 మంది వరకు కూర్చోవటానికి వీలౌతుంది.

సమావేశ స్థలంలో తంతి, తపాలా సౌకర్యాలు కూడా చేయబడుతున్నాయి

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు సుమారు 600 మంది, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు 8 వందలమంది, ప్రముఖాతిథులూ ఆహ్వాన సంఘ సభ్యులూ ప్రేక్షకులు కలిసి సుమారు 60 వేల మంది యీ పందిళ్ళలో హాయిగా యిముడుకోగల్గు తమ అభిప్రాయాన్ని శ్రీ పి. రంగారెడ్డిగారు పత్రికా విలేఖరులకు వ్యక్త పరిచారు

శ్రీయుతులు రంగారెడ్డి రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు యీ రోజున ఎగ్జిబిషన్ గ్రౌండ్సుకు వెళ్ళి అక్కడ జరుగుతున్న యేర్పాట్లను పరిశీలించి వచ్చారు.

క్విమోయ్ రక్షణకై యుద్ధానికి దిగబోము

ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్ అక్టోబరు 4

కేవలం క్విమోయ్, మట్సూదీవులను రక్షించటానికి అమెరికా సైనికులు యుద్ధాలలో దిగబోరని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు ప్రకటించారు

సెనేట్ విదేశసంబంధాల సంఘం అధ్యక్షుడు శ్రీ రోడ్ ఐలాండ్ సెనేటర్ థియోడోర్ గ్రీన్‌కు వ్రాసిన లేఖలో శ్రీ ఐసెన్‌హోవర్ పై విధంగా ప్రకటించారు,

క్విమోయ్, మట్సుదీవులను కలుపుకోవటం వల్ల ఫార్మోజా, పెస్కాడోర్ దీవులను ఆక్రమించుకొనటానికి మార్గమేర్పడగలదనీ, తద్వారా పసిఫిక్ ప్రాంతం నుంచి అమెరికను తరిమివేయగలమనీ కమ్యూనిస్టు చైనా నాయకులు ప్రకటించారనీ, రష్యన్ నాయకులు ప్రకటనలను వ్యర్థ ప్రలాపాలుగా తోసివేయ కూడదనీ శ్రీ ఐసెన్‌హోవర్ వ్రాశారు ఫార్మోజా పెస్కాడోర్ దీవుల రక్షణకు అవసరమైన సమయంలో క్విమోయ్ మట్సులను కాపాడవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు, సైనికులు రాకుండా చేయటానికి శాయశక్తులా తాను కృషి చేస్తున్నాడని కూడా ఆయన వ్రాశారు.

మానవజాతి మనుగడ సందేహాస్పదం

బి. బి. సి. కార్యక్రమంలో బెర్ట్రాండ్ రసెల్ ప్రకటన

లండన్, అక్టోబర్ 3

20వ శతాబ్దం అంతమయ్యే వరకు మానవజాతి మనుగడ సందేహాస్పదమేనని ప్రముఖ తాత్వికవేత్త బెర్ట్రాండ్ రసెల్ నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నారు

ఇంటర్వ్యూలో నలుగురు పత్రికా విలేఖరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మానవ జాతి ఎదుర్కొనగల సమస్యలను గూర్చి అడగబడిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ శతాబ్దం అంతమయ్యే వాటికి మానవజాతి నశించకపోతే అది అదృష్టమేనని ఆయన అన్నారు

అణ్వస్త్ర నిరసన జరిగితే కమ్యూనిస్టు జాతినత్వం అని వార్యమని ఒక విలేఖరి వ్యాఖ్యానించగా, ఏకపక్ష నిరాయుధీకరణ అవసరం లేదనే వాదం కలిగిస్తున్నారని ఆయన అన్నారు

ఆయన ఇలా అన్నారు:

నిరాయుధీకరణకు అమెరికా, బ్రిటన్, పాటోమ్యాహ్రదయపూర్వకంగా ఒక పథకాన్ని ప్రతిపాదిస్తే రష్యా దానిని తప్పక ఆమోదించగలదని నా విశ్వాసం,

క్విమోయ్ ద్వీపం కోసం మానవజాతి విశేషంగా నాశనం కాగలభయంకర సంగ్రామ సమాదం కలదని ఆయన దూర ప్రాచ్య పరిస్థితిపై వ్యాఖ్యానించారు.

దూర ప్రాచ్యంలో అమెరికా విధానం సూయజ్‌పట్ల బ్రిటన్ అనుసరించిన విధానం వంటిదనీ ఇది విచ్ఛిన్న విధానం తప్పకుండా కాదనీ ఆయన అన్నారు.

పశ్చిమ జర్మనీపై తూర్పు జర్మనీ కన్ను

పశ్చిమ జర్మనీ, అక్టోబర్ 4

పశ్చిమ జర్మనీ రాజ్యాంగాన్ని భగ్నపరచటానికీ, అక్కడ కమ్యూనిస్టు పాలనా విధానాన్ని ప్రవేశపె

చిక్కడపల్లి రాత్రి పాఠశాల

శ్రీ ఆనందరావుగారిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబరు 5

చిక్కడపల్లిలో రాత్రి వయోజన ఉన్నత పాఠశాలకు గాంధీ జయంతి నాడు ఆంధ్రప్రదేశ్ సాక్షరత, విద్యాశాఖ ప్రత్యేకాధికారి శ్రీ డి. యల్. ఆనందరావుగారు ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజలు, సాంఘిక విద్యా సంస్థల ప్రతినిధులు హాజరైనారు.

సంఘసేవా కార్యకర్తలు వయోజన విద్యా ప్రచారంవంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు అమలుజరుపుతున్నందుకు శ్రీ ఆనందరావుగారు తమ ప్రారంభోపన్యాసంలో అభినందనలు తెలియచేశారు. దినమంతా కష్టించే శ్రామికవర్గం వయోజన రాత్రి పాఠశాలల ద్వారా విద్యనార్జించాలనీ, గృహిణులు సయితం విద్య నార్జించి విజ్ఞానవంతులు కావడానికి ఇప్పుడు అవకాశం ఏర్పడినదని ఆయన అన్నారు. ఇతర దేశాల్లోవలెనే సంస్థలే విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠ్యగ్రంథాలు, పరికరాలు సమకూర్చాలనీ అయన్నారు.

రాత్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. హెచ్. భాస్కరరావుగారు రాత్రి పాఠశాలా వ్యవస్థకతను సాంఘిక, విద్యా విస్తరణావశ్యకతను గూర్చి ప్రసంగించారు. చిక్కడపల్లి సమీపంగా ఉన్న జవహర్‌నగర్, అజామాబాదు, నల్లకుంట మున్నగు ప్రాంతాల శ్రామిక వర్గాన్ని విజ్ఞాన వంతులను చేయాలనే దృఢ సంకల్పంతో తాము, ఇతర సంఘసేవకులు ఈ పాఠశాలను నెలకొల్పామని అన్నారు. స్థానికంగాఉండే వివిధ సంఘాలను సమైక్యం చేసి సహకార సమస్యయాను సాధించడానికి గాను ప్రభుత్వ పరంగా స్థానిక నాయక శిక్షణ శిబిరం నెలకొల్పబడగలదని కూడా వెల్లడించారు. శిక్షకులకు సాంఘిక విద్యాశాఖ సర్టిఫికెట్లు ఇవ్వగలదు.

వయోజన విద్యా ప్రచారానికి సంబంధించిన చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. చిత్రాలను ప్రసంశనీయంగా వివరించిన శ్రీ కేశరి హనుమాన్ (కల్చరల్ ఆఫీసరైనందు) మహాత్ముని పటస్థాపనార్థం ప్రార్థనలు జరిపించారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

వాహనాల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, అక్టోబర్ 4

లోగడ వాహనాల రిజిస్ట్రేషనుకు నిర్ణయించిన సెప్టెంబరు 30 వ తేదీ గడువు అక్టోబర్ 10వ తేదీవరకు పొడిగించబడింది.

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎప్పుడు ఒక ఏపా బర్లింగ్టన్ గ్రైప్ మిక్చర్ సిద్ధంగా వుంచుకోండి. కాయువు, పొట్ట, కడుపు నొప్పి, అజీర్ణత్వత్వగైరాలకుండి అది వెంటనే ఉపశమనం కలుగజేయును. అది సురక్షితమైనది. అపోహంగా గుడుమింగుము.

బర్లింగ్టన్స్ గ్రైప్ మిక్చర్

ఇండియాలో తయారుచేసినది

బర్లింగ్టన్ బర్‌బిడైస్ అండ్ కో (ఇండియా)

25, బిలాల్ స్ట్రీట్, మద్రాసు-1.

ఏజంట్లు: (1) బిడిల్ సాయర్ & కో (ఇండియా) ప్రై. లి., మద్రాసు. (2) మెసర్స్ అమర్‌చంద్, సోబాచంద్ మద్రాసు-3.

గాంధీ జయంతి ఉత్సవాలు

పోచంపల్లిలో గాంధీ జయంతి

హైదరాబాద్, అక్టోబర్ 4

మొదటి భూదాన గ్రామమైన పోచంపల్లిలో ప్రజలు మహోత్సాహంతో గాంధీ జయంతి జరుపుకొన్నారు. ప్రభాత భేరితో కార్యక్రమం ప్రారంభమైనది. పతాక ఆవిష్కరణ జరిగిన తరువాత గీతా పఠనం జరిగినది. పురవీధులలో ఊరేగింపు జరిగినది. ఊరేగింపులో పాల్గొన్న స్త్రీలు "సర్వోదయ పాత్ర" నిర్వహించారు. గాంధీజీ కి ప్రియమైన "రామ్‌ధున్" గానం చేయబడినది. కల్లు గీత పరిశ్రమను వర్జించిన పని వారలు కూడా ఉత్సవంలో పాల్గొన్నారు.

కొత్తబావుల సబ్సిడీ పథకం

హైదరాబాద్, అక్టోబర్ 4

సర్వే జరగని గ్రామాలలో కొత్త బావుల సబ్సిడీ పథకం క్రింద అప్పులను యీ క్రింది పరతులకు లోబడి మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

1, అప్పు తీసుకొన్నందుకు గాను సర్వే జరగక భూమిని తాకట్టు పెట్టవలయును. ఆ భూమి ఉనికి గుర్తు ఉండాలి.

2 అంతే గాక, తీసుకొన్న అప్పు మొత్తానికి పూచీ కూడా ఉండాలి.

బన్సీలాల్‌పేట బస్తీ కాంగ్రెస్

నిజాంబాదు, అక్టోబర్ 4

బన్సీలాల్ పేట బస్తీ కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ జయంత్యుత్సవం జరిగినది. శ్రీ కె. ఎస్. నారాయణ మదురి నరసింహారావు గార్లు ఈ పండగ్గంలో ప్రసంగించారు.

పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడింది. బస్తీ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. బి. ముస్సీ అధ్యక్షతలో సభ ముగిసినది.

చాదర్‌ఘాట్ ప్రభుత్వోన్నత పాఠశాల

హైదరాబాద్, అక్టోబర్ 4

చాదర్‌ఘాట్ ప్రభుత్వోన్నత పాఠశాలలో ఈ నెల 2వ తేదీన గాంధీ జయంతి ఉత్సవము జయప్రదంగా జరుపబడింది. సాయంత్రం గాంధీజీ జీవితములోని వివిధ దశలను తెలుపు చిత్రపటములుగల చిత్ర ప్రదర్శనశాల ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిచే తెరువబడినది.

పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సీతారామారావుగారు, వయోవృద్ధులు, గాంధీజీ అడుగుజాడలలో సుమారు 80 సంవత్సరములపైనుండి నడుచుచు గాంధీజీ సూక్తులు, సూత్రములపై గొప్ప గౌరవముగల శ్రీ కాళేశ్వరరావుగారిని అందరికి పరిచయముచేసి వారిని అధ్యక్షపదవి నలంకరించవలసిందిగా ప్రార్థించిరి.

అధ్యక్షులు తమ తొలిపలుకులలో గాంధీ జయంత్యుత్సవ ప్రాధాన్యతను, కాంగ్రెస్, కాంగ్రెసు నాయకులు దేశముకొరకై చేసిన సేవను గురించి వివరించిరి.

తరువాత శ్రీమతి ఇలిందల సరస్వతీ దేవిగారు గాంధీజీ సూక్తులపై సువ్యక్తపరచిరి. నిజముగా గాంధీజీ కోరుకున్న సమాజమును కర్తృత్వమని, అయన మనకు సత్యం, అహింసలను మహత్తరమైన సాధనములను ప్రసాదించారని శ్రీమతి సరస్వతీదేవి అన్నారు. గాంధీ పోతమాత్యుడు భాగవతంలో వర్ణించినట్లు భగవంతుడు సర్వాంతర్యామి అని ఎక్కడైనమ కలడని నమ్మారని, సత్యాగ్రాహి తప్పక భగవంతుడు సహాయపడునని గాంధీజీ విశ్వాసమని తన ఉపన్యాసంలో తెల్పిరి. నాటకముగా కూడా ప్రదర్శింపబడినది ఈ నాటకమును పాఠశాలాపాధ్యాయులు శ్రీ కుసూర్ మీర్జాగారు రచించిరి

విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు ఇంతియాజుద్దీను వందన సమర్పణతో సభ ముగిసినది.

హుస్సేనీ ఆలం

హైదరాబాద్, అక్టోబర్ 4

హుస్సేనీఆలంలోని అంబర్ చరఖా శిక్షణ కేంద్రంలో గాంధీ జయంత్యుత్సవం జరుపబడినది. అక్టోబర్ 1 వ తేదీ నుంచి వరుసగా 24 గంటల సేపు సూత్రయజ్ఞం జరిగినది.

సూత్రయజ్ఞం జరుగుతున్నంత సేపు భగవద్గీత, కోరాన్, బైబిల్ పఠనం జరిగినది, సాయంత్రం సభ జరిగినది పార్లమెంటు సభ్యులు శ్రీ రామానందతీర్థ, శ్రీ రామకృష్ణ ధూత్ గార్లు సభలో ప్రసంగించారు, ప్రార్థనలతో సభ ముగిసినది.

సర్దార్‌నగర్

హైదరాబాద్, అక్టోబర్ 4

సర్దార్ నగర్ ప్రభుత్వ ప్రైమరి పాఠశాలలో గాంధీ జయంతి ఉత్సవం జరిగినది వంచాయతీ సర్పంచ్ శ్రీ శరభలింగం అధ్యక్షతన సభ జరిగినది, ప్రధానోపాధ్యాయుడు శ్రీ పరసవేది, ఉపాధ్యాయుడు శ్రీ సుభాష్ రెడ్డి గార్లు గాంధీజీ జీవితాన్ని గూర్చి ప్రసంగించారు బాపూజీ చిత్రపటం ఊరేగించబడినది.

సదాశివపేట

ఆంధ్రబాల యువజన సంఘం మహాత్మగాంధి జయంతి జరుపుకొన్నది. శ్రీ ఎం. రాచయ్యగారిచే జండా వందన కార్యక్రమము జరుపబడినది. ఉదయం శ్రీ శివురాందుర్గయ్య పంతులు గారిచే గీతా పారాయణము జరుపబడినది. తర్వాత తదితర కార్యక్రమములన్నియు జయప్రదముగా జరుపబడినది.

విద్యానగర్

విద్యానగర్, అక్టోబర్ 2

గాంధీ జన్మదినోత్సవ సందర్భంలో విద్యానగర్ బాలానందసంఘవారి ఆధ్వర్యాన ఉదయం పతాకావిష్కరణ జరిగినది: ఆవ్వేన సంఘాధ్యక్షులు శ్రీ సుసర్ల సూర్యప్రకాశంగారు పతాకావిష్కరణ చేశారు. శ్రీ ప్రకాశంగారు గాంధీ జీవితాన్ని, ఆయన్ని ఎదుర్కొన్న సంఘటనలను స్థూలంగా వివరించారు. బాలానంద సంఘం అధ్యక్షులు శ్రీ ప్రసాదరావుగారు ఉపన్యసించారు.

అనంతరము సాయంత్రం 4 గంటలకు బాలురచే వక్తృత్వపు పోటీ, ఆ తరువాత గాంధీజీ యిష్ట ప్రార్థన "రఘుపతి రాఘవ రాజారాం"తో సభ దిగ్విజయముగా నడుపబడినది.

నిజామాబాద్ బీడీ మజ్దూరు సంఘం

నిజామాబాద్, అక్టోబర్ 3

నిజామాబాద్ బీడీ కార్మికులు నేడు జయప్రదంగా గాంధీ జయంతిజరిపారు. నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి అధ్వర్యాన వందలాది కార్మికులతో ఊరేగింపు జరిగినది. శివాజీ బీడీ కార్ఖానా మూసివేయబడిన ఫలితంగా 150 మంది కార్మికులు నిరుద్యోగులైనారు. ఇందుకు ఆక్షేపణగా 5 గురు కార్మికులు సత్యాగ్రహం చేసి అరెస్టు చేయబడినారు.

నందికండి

నందికండి, అక్టోబర్ 2

సంగారెడ్డి తాలూకా నందికండి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గాంధీ జయంత్యుత్సవం జరిగినది ఉదయం ప్రభాతభేరి, తరువాత సూత్రయజ్ఞం జరిగినది సర్పంచ్ నరసింహారెడ్డి జాతీయ పతాకను ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో ప్రసంగం జరిగినది శ్రీ పూర్ణచంద్రరావుగారి అధ్వర్యాన మధ్యాహ్నం ఆటల పోటీలు జరిగినవి రాత్రి వినోద సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ప్రధానోపాధ్యాయుడు శ్రీ లక్ష్మయ్యగారి వందన సమర్పణతో ఉత్సవం ముగిసినది

ధారూర్

ధారూర్, అక్టోబర్ 5

ధారూర్ గ్రామములో అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జన్మదినోత్సవము అతివైభవంగా జరుపబడినది. ఉదయము 5 గంటల నుండి 8 గంటల వరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులుకలిసి ప్రభాతఫేరి జరిపారు. 8 1/2 గంటలకు పాఠశాల ఆవరణలో శ్రీ గోపాల్‌కిషన్‌రావు ప్రతాకోత్సవము జరిపిరి. విద్యార్థులు గాంధీగారి జీవితముగూర్చి తెలిపిరి గాంధిగారి జీవిత చరిత్రపై విద్యార్థులు మాట్లాడారు. ఉదయం బాలికల పాఠశాలలో శ్రీమతి నూరిన్నీసా ప్రధానోపాధ్యాయిని పతాకోత్సవం చేశారు 9 గంటలకు బాలుర పాఠశాలలో బాలురు, బాలికలు సూత్రయజ్ఞము జరిపిరి.

మరికల్లు మండల కాంగ్రెసు

మరికల్లు, అక్టోబర్ 4

మరికల్లు మండల కాంగ్రెసు ఆధ్వర్యముతో గాంధీజీ జయంతి జరిగింది ఉదయం పుర వీధులలో బాల బాలికల ప్రభాత ఫేరి జరిపారు. బాలికా పాఠశాల మండల కాంగ్రెసు కార్యాలయం, పంచాయతీ బోర్డు మాధ్యమిక పాఠశాలలపై పతాకోత్సవంజరిగింది. అనంతరం మాధ్యమిక పాఠశాలలో సభికులకు తేనీటి విందు జరిగింది. మండల కాంగ్రెస్ కార్యాలయంలో సహకార్యదర్శి కె. లింగమూర్తిగారుసూత్రయజ్ఞం పోటీ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు అధికసంఖ్యలు పాల్గొన్నారు. పోటీకి ప్రతి ఒక్కరికి 8 ప్రతిపత్రకులు ఇవ్వబడ్డాయి. ప్రథమ బహుమతి శ్రీమతి కమల రత్నమ్మ గారు 150 పోగులు, గట్టు మల్లయ్య 134 పోగులు తీసినందున ద్వితీయ బహుమతి పొందినారు.

రామాయంపేట

రామాయంపేట, అక్టోబరు 3

గాంధీజీ జన్మదినోత్సవము రామాయంపేటలో దిగ్విజయముగా జరుపబడినది ఉదయము పాఠశాలలో సమావేశము ఏర్పాటు చేయబడింది ఈ సమావేశములో పలువురు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గాంధీ జీవితమును గురించి మాట్లాడిరి. సమావేశానంతరము ఉన్నత పాఠశాల యందు సూతయజ్ఞము ఏర్పాటు చేయబడినది ఈ సందర్భమున ప్రధానోపాధ్యాయుడు శ్రీ సూర్యనారాయణ గారు నిరుద్యోగ సమస్యను తీర్చుటలో సూత్రయజ్ఞ ఆర్థిక ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. తర్వాత పాఠశాలల విద్యార్థులు పాఠశాలావరణములను మరియు ఆట స్థలములను శుభ్రపరచుకొనిరి.

ఆ మధ్యాహ్నము గాంధీజీ పటమును పువ్వులచే శృంగారించబడిన ఎద్దుల బండిపై పూరేగించబడెను, ఈ పూరేగింపులో అనేక మంది గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొనిరి. వీధుల యందు భజన చేయుచు తిరిగిన తరువాత పూరేగింపు గాంధీ విగ్రహము వద్దకు చేరుకున్నది. అక్కడే బహిరంగ సభ జరిగినది. ఈ సభకు జిల్లా డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ సూర్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. సభానకు గాంధీజీ జీవితమును గురించి, వారు దేశమునకు గావించిన సేవను గురించి వివరముగా ఉపన్యసించిరి స్థానిక ప్రజలు కూడా పలువురు ఉపన్యాసములయందు పాల్గొనిరి, ఉపన్యాసముల తరువాత గాంధీజీ జీవితముపై బుర్రకథ చెప్పబడెను.

ఇబ్రాహింపట్టణం

మహాత్మగాంధీగారి జయంతి సందర్భమున ఇబ్రాహింపట్టణ స్థానిక ఉన్నత మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలలో సమావేశములు జయప్రదముగా జరిగినవి. ఉదయం 8 గంటలకు విద్యార్థులు ప్రభాతి భేరి జరిపారు. పిమ్మట ఆయా పాఠశాలల ఆవరణలలో పతాకవందనములు జరిగినవి, కమ్యూనిటిహాలు (భవనము) పై పురపాలక సంఘాధ్యక్షులు మండల కాంగ్రెసు కార్యాలయముపై కార్యదర్శి పతాకములు ఎగువవేసిరి. అనంతరం ఇబ్రాహింపట్టణం నుండి నాయనపల్లి అను గ్రామమువరకు పదయాత్ర జరపబడెను. దినమంతయు సూత్రయజ్ఞములోను, ఉపన్యాసములతో రామ్‌ధున్ భజనలతో కాలక్షేపము జరిగినది.

ఘటకేశ్వర్

ఘటకేశ్వర్, అక్టోబర్ 3

నేడిక్కడ గురుకుల్‌లో గాంధీజయంతి వైభవంగా జరిగినది ఈ సందర్భంలో జరిగిన సభకు లక్ష్మణ్‌జీ అధ్యక్షత వహించారు. బ్రహ్మచారులు, ఉపాధ్యాయులు గాంధీజీపై పాటలు, పద్యాలు చదివారు.

పెద్ద పెండ్యాల చేనేత సహకార సంఘం

పెద్ద పెండ్యాల(వరంగల్ జిల్లా), అక్టోబరు 2.

పెద్ద పెండ్యాల చేనేత సహకార సంఘ సర్వ సభ్య సమావేశం సెప్టెంబరు 25వ తేదీన జరిగింది. శ్రీ మందా వెంకటయ్య గారు అధ్యక్షత వహించారు రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ బేతి కేశవరెడ్డి గారు సహకార పతాకావిష్కరణోత్సవం జరిపారు. హైదరాబాద్ చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పవారు విఠల్‌రావు గారు సభను ప్రారంభించారు.

1954 నుంచి 1957 వరకు సంఘాలకు రావలసి ఉన్న సబ్సిడీని సత్వరంగా ఇప్పించాలని సభ వారు ఉత్కగ్రీవంగా ప్రభుత్వాన్ని కోరారు.

రిజర్వ్ బ్యాంక్ నుండి గాని, స్టేట్ బ్యాంకు నుండి గాని సంఘాలకు అప్పు దొరకేటంత వరకు సెన్సు నిధి నుండి ఇచ్చిన అప్పుల కిస్తీ వసూళ్ళు ఆపాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

ఇప్పుడు నిర్మాణంలో ఉన్న మాడల్ సెంటర్ కూ, డై హౌసుకూ రూ 10,000 వరకు ఖర్చు చేయుటకు అనుమతించబడింది.

సంఘ కార్యాలయానికి, గోదాముకు, మార్కండేయ దేవాలయ భవనాన్ని ఖరీదు చేయుటకు నిశ్చయించబడింది. 1954 నుండి 1958 వరకూ, కార్యవర్గ సమర్పించిన నివేదిక 1958-59 బడ్జెటు ఆమోదించబడినవి.

ఎన్నికలు

తరువాత జరిగిన కార్యవర్గ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ మందా వెంకయ్య గారు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ బాలిశంటి శంకరయ్య, కార్యదర్శిగా శ్రీ పంతము పాపయ్య, కోశాధికారిగా శ్రీ ఆదెపు రాజయ్య గారలు ఎన్నికైనారు.

7 గురితో కూడిన కార్యవర్గాన్ని గూడా ఎన్నుకోడ మైనది.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 4

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు అక్టోబరు 11వ తేదీ ఉదయం 7 గంటలకు ఆర్మూరుకు బైలుదేరారు. చౌట్‌పల్లి, మెట్టుపల్లి ప్రాంతాలు కూడా సందర్శించి అదే రోజు రాత్రి 10 గంటలకు నగరానికి తిరిగి వస్తారు మళ్ళీ 14 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చిట్యాలకు బైలుదేరి, అక్కడి నుండి నల్లగొండ వెడతారు. అదేరోజు రాత్రి 11-30 గంటలకు తిరిగి నగరానికి వస్తారు.

ఫ్రాన్స్‌లో అల్జీరియా మాలీనీకరణ తథ్యం

జనరల్ డిగాల్ ప్రసంగంపై పరిశీలకుల అభిప్రాయం

పారిస్, అక్టోబర్ 3

కాన్‌స్టాంటిన్‌లో జనరల్ డిగాల్ ఈ రోజున చేసిన ప్రసంగాన్ని బట్టి చూస్తే అల్జీరియా ఫ్రాన్స్‌లో పూర్తిగా లీనీకరించటానికి ఒక కచ్చితమైన ప్రణాళిక సిద్ధం చేయబడిందన్న విషయం స్పష్టమవుతుంది, అయితే మున్ముందు దానిని ప్రత్యేక రాజకీయ ప్రతిపత్తి ఇవ్వటానికి మాత్రం మార్గం తెరచిఉంచబడుతుందని ఇక్కడి వర్గాలవారు భావిస్తున్నారు.

ఆ ఉపన్యాసం ధోరణిని చిట్టిచూస్తే కైరోలోని తిరుగుబాటు నాయకులతో రాయబారాలు జరిపే అవకాశం ఎంతమాత్రం లేదని ఇక్కడి ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక అల్జీరియాకు స్వాతంత్ర్యం ఇవ్వాలనే అభిప్రాయం కలవారు కొందరు జనరల్ డిగాల్ ఇలా చేయబోతున్నాడని వెలిబుచ్చుతున్న అభిప్రాయాలు కూడా అబద్ధమనే ఈ ఉపన్యాసం తల్లి వెల్లడౌతున్నది.

అల్జీరియా పంచవర్ష ప్రణాళిక

జాతీయ వాదుల వైఖరిలో మార్పులేదట

కైరో, అక్టోబర్ 4

అల్జీరియాకు సంబంధించి జనరల్ డిగాల్ ప్రకటించిన పంచవర్ష ప్రణాళికపై వ్యాఖ్యానించటానికి "స్వతంత్ర అల్జీరియా" ప్రభుత్వ ప్రధాని శ్రీ ఫెర్హాట్ అబ్బాస్ నిరాకరించారు.

జనరల్ డిగాల్ ప్రసంగంలో ప్రత్యేకించి కొత్తగా చెప్పినదేమీలేదని అల్జీరియా జాతీయ విమోచన మండలి సన్నిహిత వర్గాలవారు వ్యాఖ్యానించారు. అల్జీరియా ఒకే ఒక కోర్కె స్వాతంత్ర్యమనీ, అది సిద్ధించినదాకా పోరాటంసాగుతుందనీవీరు వెల్లడించారు.

శ్రీ కేస్కర్‌కు మరాఠీ సంఘ సన్మానం

బొంబాయి, అక్టోబరు 3

బొంబాయిలోని మరాఠీ సాహిత్య సంఘం, యీ రోజున యూనియన్ సమాచార ప్రసార శాఖామాత్యులు శ్రీ బి.వి. కేస్కర్‌కు గిర్గాంలో ఒక సన్మానం జరిపింది.

ఆ సమావేశంలో ప్రసంగిస్తూ డా॥ కేస్కర్, మరాఠీ నాటకములకూ, వాఙ్మయానికీ పై సంఘం చేసిన సేవను గుర్తించారు. ఆ సంఘం తన కార్యకలాపాలను మరింత విస్తృతం చేయగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు

తంగెడపల్లిలో గీత కార్మికుల సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 4

సెప్టెంబరు 25వ తేదీన ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కె. సదవంతరావుగారు తంగెడపల్లి గ్రామం సందర్శించి గీత కార్మికుల సహకార సంఘం స్థాపన సందర్భంగా జరిగిన సమావేశానికి హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్‌లో 8 లక్షల మంది గీత కార్మికులున్నారనీ, అందరూ కలిసి సహకార రంగంలో పని చేయటంద్వారా అభివృద్ధి సాధ్యం కాదనీ మంత్రిగారు సూచించారు. సంఘాలవల్ల మధ్యదళారులను తొలగించి, లాభం నేరుగా కార్మికులకే చెందునట్లు చేయ వీలవుతుందనీ నల్లగొండ జిల్లాలో నల్లగొండలో ఒకటి, భువనగిరిలో ఒకటి సహకార సంఘాలు ఏర్పాటు చేయబడగలవనీ మంత్రిగారు పేర్కొన్నారు

శాసనసభ ఉపాధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, 'ప్రతివాడూ అందరికోసం, అందరూ ప్రతివాని కోసం' అనే సిద్ధాంతాన్ని గుర్తుచేసి, యీ సహకార సంఘం ఆదర్శవంతంగా నడుపగలదన్న ఆశాభావం వెల్లడించారు.

బేసిక్, సాంఘిక విద్యా స్పెషల్ ఆఫీసర్ కార్యాలయం

హైదరాబాద్, అక్టోబర్ 3

బేసిక్, సాంఘిక విద్య స్పెషల్ ఆఫీసర్ కార్యాలయం హైదరాబాద్‌లోని ఘాపేల్ రోడ్డులోని విద్యాశాఖాధికారి (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్) భవనానికి ఆఫీసుకు మార్చబడిందని బేసిక్ సాంఘిక విద్యా స్పెషల్ ఆఫీసరు తెలియజేస్తున్నారు.

సత్యనారాయణ దేవాలయ మండల కమిటీ

శ్రీ పిడతల రంగారెడ్డి ఉద్బోధ

సికింద్రాబాద్, అక్టోబర్ 4

గత సాయంత్రం సికింద్రాబాద్‌లోని సున్నాలాల్ సంస్కృత కళాశాలలో జరిగిన సత్యనారాయణ దేవాలయ మండల కమిటీ ప్రాథమిక కాంగ్రెస్ సభ్యుల సమావేశంలో ఏ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి గారు ప్రసంగించారు.

అంతకుముందు మండల కాంగ్రెస్ కార్యకర్తలు పదయాత్రి చేశారు. ఈ యాత్రకు సహకారశాఖామంత్రి శ్రీ మెహిదీనవాజ్‌జంగ్ గారున్నూ, సికింద్రాబాద్ తిలా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. ఎస్. నారాయణగారున్నూ నాయకత్వం వహించారు ఆ ప్రాంత ప్రజలు చాలా ఉత్సాహం ప్రదర్శించారు. తమ అవసరాలను చాలా కాలంగా ఉన్న తమ కష్టనష్టాలను వివరిస్తూ ప్రతి వీధిలోనూ వివిధ సంస్థలూ, సంఘాలూ విజ్ఞాపనపత్రాలు సమర్పించారు.

పదయాత్ర సమాప్తమైన తరువాత ప్రాథమిక కాంగ్రెస్ సభ్యుల సమావేశం రాష్ట్ర శాసనసభ్యుడు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన శ్రీ కే. ఎస్. నారాయణ గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ నారాయణగారు రాష్ట్ర కాంగ్రెస్ అధినేతకు స్వాగతమిస్తూ పదయాత్రల ఉపయోగాన్నిగూర్చి శంకించినవారిలో తాను ఒకడనీ, కాంగ్రెసువాదులు, ప్రజలు ఉత్సాహం చూపారనిగూడా తాను తలచాననీ చెబుతూ ఈ రెండు రోజుల అనుభవంవల్ల తన భావాలు మారినవని అన్నారు. జిల్లా మండల కాంగ్రెస్ కమిటీలకున్నూ తన్నోత్సాహమూ, నూతన చైతన్యమూ కలిగిస్తున్న శ్రీ రంగారెడ్డిగారిని ఆయన అభినందించారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ క్రిందఉన్న 12 మండల కాంగ్రెస్ కమిటీలు తమ తమ ప్రాంతాలలో పదయాత్రలు చేస్తున్నదని అన్నారు.

శ్రీ రంగారెడ్డిగారు ప్రసంగిస్తూ ఇక్కడ మాత్రమేగాక, రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గూడా కాంగ్రెస్ కమిటీలు ఉత్సాహ పూర్వకంగా పదయాత్రలు జరుగుతున్నందుకు సంతోషం వెలిబుచ్చారు. ప్రతి మండలిలోనూ ప్రాథమిక కాంగ్రెస్ కమిటీ సభ్యులుండి 50 మందిని ఎంచుకొని వారికి 100 కుటుంబాలను ఒప్పజెప్పాలి. ఈ కుటుంబాలతో వారు స్నేహిత సంబంధం కల్పించుకొని, వారి కష్టసుఖాలను తెలుసుకొని, అవసరమైనప్పుడు వారికి సహాయం చేయాలి. ఇలా చేసినట్లయితే తమకు నాయకత్వం వహించదగిన సంస్థ కాంగ్రెసేనని దృఢంగా విశ్వసిస్తున్న ప్రజల లో క్రమంగా తప్పక అభిమానం కలుగుతుంది. ప్రజలకు నిరంతరంగా సేవ చేయడమే నైజమే కాంగ్రెసు భవిష్యత్తు అక్షయనిధి ఉంటుంది. ఈ పదయాత్ర అందుకు ప్రథమ సోపానం అని శ్రీ రంగారెడ్డి అన్నారు

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వంచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాన్ని శ్రీ రంగారెడ్డి గారు వివరించారు.

కాంగ్రెస్ కార్యకర్తలను గాంధీజీ అడుగు జాడలలో నడవాలని శ్రీ రెడ్డి ఉద్బోధించారు.

కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఆదిక సంఖ్యలో ఏ. ఐ. సి. సి సమావేశాన్ని దర్శించి, సమావేశాన్ని జయప్రదం చేయాలని శ్రీ రంగారెడ్డి కోరారు.

మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ యాదగిరి వందన సమర్పణతోనూ. జాతీయ గీత గానంతోనూ సభ సమాప్తమైనది.

నల్లగొండలో సెమినార్

హైదరాబాద్, అక్టోబరు 4

నల్లగొండ జిల్లా ద్వితీయ జిల్లా స్థాయి సమావేశం ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో అక్టోబరు 14 నుండి 16 వరకు జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 14వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. ప్రణాళికశాఖా మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహిస్తారు, వ్యవసాయం, ఇరిగేషన్, పశుపోషణ, సహకారం పంచాయతీలు మొదలగు అనేక విషయాలను గురించి చర్చ జరుగుతుంది. సమావేశానికి సుమారు 800 మంది ప్రతినిధులు హాజరవుతారు, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు చెందిన వివిధ శాఖాధిపతులు కూడా హాజరవుతారు.

అహమ్మదాబాదు, అక్టోబరు 4

మహాగుజరాత్ జనతాపరిషత్ నడుపుతున్న మార్జియర్సు మెమోరియల్ సత్యాగ్రహంలో యీ రోజున సౌరాష్ట్రంనుంచి వచ్చిన నలుగురూ, అహమ్మదాబాదు నగరం నుంచి వచ్చిన ఐదుగురూ అరెస్టు చేయబడ్డారు.

దేవరకొండ డెవలప్‌మెంటు బ్లాకు

విజ్ఞాన భవన ప్రారంభోత్సవం

దేవరకొండ, అక్టోబర్ 4

ఈ గ్రామంలో బ్లాకు డెవలప్‌మెంటు పథకం నిర్మించబడిన విజ్ఞాన భవనము నకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఉపాధ్యక్షులైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సెప్టెంబరు 30 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు, బ్లాకు ప్లానింగు అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులైన శ్రీ డి. పుల్లారెడ్డిగారు అధ్యక్షత వహించారు బ్లాకు డెవలప్‌మెంటు అధికారి శ్రీ యం గోపినాథ్‌గారు పరిచయ వాక్కుల మడువుచు విజ్ఞానభవన నిర్మాణావశ్యకతనుగూర్చి దాని ధ్యేయాన్ని గురించి క్లుప్తంగా వివరించారు దాని కైన వ్యయ పట్టికను చదివి వినిపించారు, ఈ సౌధ నిర్మాణమునకు రు. 10,200/- వ్యయమైంది. ఇది గాక బిల్డింగుకైనవి స్తరణ, పర్నిచరు, విద్యుత్ అలంకరణలు, రేడియో వగైరాలకై ప్రజల చందాలనుండి మొత్తం రుపాయలు 6640 12 వ్యయమును, దాని వివరములను సభానందులకు చదివి వినిపించడ మైనది.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రసంగిస్తూ ఈ విజ్ఞాన భవనాన్ని సద్వినియోగపరచుకోవలసిన అవశ్యకతను ఉద్ఘాటించారు దాని నిర్వహణ విషయంలో ప్రజలు ప్రత్యేక శ్రద్ధవహించవలెనని నొక్కి చెప్పారు,

శ్రీ డి. పుల్లారెడ్డి గారు తమ అధ్యక్షోపన్యాసంలో బహు శాఖలు నుండి స్థానిక ప్రజల కోరిక

వర్కింగ్ జర్నలిస్టులు వ్యధపడితే పత్రికా పరిశ్రమ పైకి రాదు

భారత పత్రికా ప్రపంచానికి డా॥ కేస్కర్ ఉద్బోధ

బొంబాయి, అక్టోబర్ 4

"పత్రికా పరిశ్రమ ఒక సంస్థ. పత్రికాధిపతులకూ విలేఖరులకూ మధ్య సమరసభావం ఉంటేనే అది సక్రమంగా నడుస్తుంది. అది బట్టల మిల్లులు, సిమెంటు కర్మాగారాలమాదిరి పారిశ్రామిక సంస్థ కాదు. వాటిల్లో కార్మికుడు యెంత పని చేస్తాడా అన్నదొకటే పరిశీలింపబడుతుంది. కాని, పత్రికా పరిశ్రమలో జర్నలిస్టు తన బుర్రను కరగించి పోయవలసి ఉంటుంది. సరైన వాతావరణం కనుక ఆ సంస్థలో లేకపోతే అతనాపని చేయలేడు, అతను తన శక్తినంతనూ హృదయ పూర్వకంగా వినియోగించకపోతే ఆ పత్రిక తప్పకుండా దెబ్బ తినితీరుతుంది" అని యీ రోజున యిచట తన గౌరవార్థం ప్రెస్ గిల్డు ఆఫ్ ఇండియా యేర్పాటుచేసిన సమావేశంలో పాల్గొంటూ కేంద్ర సమాచార ప్రసారశాఖా మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ ఉద్ఘాటించారు.

పత్రికా పరిశ్రమను సరస్థిమైన పునాదుల మీద నిలుపటానికి పత్రికాధిపతులూ, విలేఖరులూ ఒక విధమైన సమన్వయ సూత్రాలను యేర్పాటు చేసుకోవలసి ఉందని కూడా శ్రీ కేస్కర్ సభికులకు బోధించారు.

ప్రెస్‌కమిషన్ నియమింపబడిన తరువాత దేశంలోని పత్రికాధిపతులకూ, వర్కింగు జర్నలిస్టులకూ మధ్య ఉంటూ వచ్చిన సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ కేస్కర్ ఇలా అన్నారు:

"ఆర్థికంగా సుస్థిరంగానూ, తమకు వచ్చేదానికి సంపూర్ణంగా సంతృప్తిపడే సమర్థులతోనూ పనిచేసే ప్రపంచ పత్రికలతో సాటిగా మన పత్రికలు ఉండాలి అంటే పత్రికాధిపతులూ, వర్కింగు జర్నలిస్టులూ పరస్పరం కొద్దిగానైనా అర్థం చేసుకోవాలి వారిలోని పరస్పర సుహృద్భావం పత్రికాభివృద్ధికి యెంతగానో సహాయపడుతుంది.

"పరస్పర సుహృద్భావ ప్రపూరితమైన వాతావరణం కనుక లేకపోతే, వారి నడుమ సమన్వయ భావం కొరవడితే పత్రికాధిపతులు, వర్కింగు జర్నలిస్టులు కూడా పరస్పరంగా నష్టపడటం జరుగుతుంది.

"పత్రికా స్వాతంత్ర్యానికి ఏ విధంగానూ భంగం కలగరాదన్న అభిప్రాయం భారత ప్రభుత్వానికి ఉన్నంత తీవ్రంగా మరెవరికీ ఉండిఉండదు పత్రికా స్వాతంత్ర్యాన్ని ఎలాగైనా కాపాడాలి అన్న ఆలోచనతోనే ప్రభుత్వం ప్రెస్ కమిషన్‌ను నియమించింది, ఈ పందగ్రంథంలో పత్రికల విషయంలో ప్రభుత్వం యేంచేయగలదు అన్న విషయము యేయే నియమాలను, శాసనాలను చేయవచ్చు అన్న విషయాలను సమగ్రంగా పరిశీలించకపోతే అది యే పనిచేసినా పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరమైనదిగానే భావింపబడుతుంది.

"ప్రెస్ కమిషన్ అత్యద్భుతమైన నివేదికను సమర్పించింది, కాని అదిచేసిన సిఫారసు లన్నింటినీ అమలు జరుపటానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు. అలా చేయటానికి అవకాశం కూడా లేదు కమిషన్ నివేదికలో మరికొన్ని సూచనలుకూడా ఉన్నాయి వాటిని పత్రికాధిపతులు అమలు జరుపవలసిఉంది.'

"వర్కింగ్ జర్నలిసులచట్టం నిజంగా మనకు గర్వకారణమైనది, ఇది నిజంగా భారతీయ పత్రికా లేఖనచరిత్రలో మరువరానిదనే చెప్పాలి."

వర్కింగు జర్నలిస్టులచట్టాన్ని గురించి డా॥ కేస్కర్ యిలాఅన్నారు:

"ఈచట్టాన్ని వర్కింగు జర్నలిస్టుల హక్కులనూ పదుపాయాలనూ వరుసపెట్టి చెప్పేదిగామాత్రం భావించటానికి వీల్లేదు చట్టం పుట్టకపూర్వం జర్నలిస్టులపరిస్థితి అయోమయంగా ఉండేది. వారికి పారిశ్రామికచట్టంక్రిందరక్షణపొందేఅవకాశం అప్పుడుఉండేదికాదు. ఇప్పుడీ చట్టం, వర్కింగు జర్నలిస్టులకు అవసరమైన రక్షణకల్పించి తన ధర్మాన్ని నెరవేర్చుకున్నదనే నేను భావిస్తాను."

శాసనాలన్నింటి మాదిరిగానే యీ చట్టంకూడా సక్రమంగావనిచేయాలి అంటే కొంతకాలం పడుతుందనీ, ఈ చట్టంయొక్క ఆశయం పత్రికల పరిశ్రమను సక్రమమార్గాన నడపటమేనని కూడా ఈ సందర్భంలో డా॥ కేస్కర్ వివరించారు.

ప్రెస్ కౌన్సిల్ నియమింపబడాలని ప్రెస్‌కమిషన్ చేసిన సూచనను గురించి మాట్లాడుతూ, డా॥ కేస్కర్, పత్రికాధిపతులకు, జర్నలిస్టులకు ఆమోదకరమైన ఒక సూత్రావళి తయారయేవరకు అవనిని చేయటానికి ప్రభుత్వం పూనుకోదని తెలియచేశారు. ప్రెస్ కౌన్సిల్ నిర్మాణానికి సంబంధించిన ఒక బిల్లు ఈక్రిందట పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడ్డదనీ కాని, దాన్ని పత్రికాధిపతులూ, పత్రికా విలేఖరులూ కూడా వివిధ కారణాలను సూచించి ప్రతిఘటించారనీకూడా డా॥ కేస్కర్ వ్యక్త పరిచారు.

"ప్రెస్ కౌన్సిల్ అన్నదే ఉండరాదనీ పత్రికా పరిశ్రమలో యే నియమావళి ప్రవేశపెట్టబడినా అది బహిరంగా జరుగవలసినదేనని పత్రికాధిపతులన్నారు. బిల్లులో సూచించిన ప్రకారం ప్రెస్ కౌన్సిల్‌ను నిర్మించటం పనికిరాదనీ, దానికన్నో మార్పులు చేయవలసి ఉన్నాయనీ వర్కింగ్ జర్నలిస్టులు తెలియపరిచారు"

"పత్రికా పరిశ్రమకు చేతనైనంతగా సహాయం చేయాలనే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రెస్ కౌన్సిల్ నిర్మాణం విషయంలో ప్రభుత్వానికి ప్రత్యక్షంగా చెప్పదగినంత పట్టుదల యేమీ లేదు అందుకనే, ఉభయ వర్గాలూ ప్రతిఘటిస్తున్నా యీ కార్యాచరణకు తొందరపడి పూనుకోవటం కంటె ఉభయ వర్గాలకూ మధ్య ఉన్న భేదాభిప్రాయాలు కొంతవరకైనా తొలగే వరకు వేచిఉండటం ఉత్తమమని ప్రభుత్వం నిర్ణయించుకుంది, అందుకనే దాన్ని అలా పెండింగ్‌లో ఉంచటం భావ్యమని నిశ్చయించుకుంది" అని కూడా డా॥ కేస్కర్ అన్నారు.

ప్రెస్ కమిషన్ సిఫారసులకు విరుద్ధంగా ప్రవర్తించటం యెప్పటికీ జరుగదని డా॥ కేస్కర్ యీ సందర్భంలో వెల్లడిచేశారు, ప్రెస్ కమిషన్‌ను గురించి ప్రస్తావిస్తూ "ఆ విషయంలో మేమేమీ తొందరపడటం లేదు" అన్నారు.

వేతనాలను నిర్ణయించే విషయం మీదమాటాడుతూ డా॥ కేస్కర్, "ఈ విషయంలో త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తాము" అన్నారు.

"పార్లమెంటు, దీనికి సంబంధించిన ఒక చట్టాన్ని పాస్ చేసింది, పత్రికా పరిశ్రమలో పరిస్థితులు యేవిధంగా యెలా మస్థిరమౌతాయో మేంచూడదలుచుకున్నాం" అని కూడా డాక్టర్ కేస్కర్ యీ సందర్భంలో తెలియపరిచారు.

వ్యాపార సంబంధమైనప్రసారాలకూ ప్రకటనలకూ, ఫిలిం పాటలకూ సంబంధించినంతవరకు ఆల్ యిండియా రేడియో అనుసరించే విధానం మీద డాక్టర్ కేస్కర్‌ను యెందరో ప్రశ్నించటం జరిగింది. వారందరికీ సమాధానంగా డాక్టర్ కేస్కర్, ప్రకటనలను అంగీకరించుటమూ, వ్యాపార సంబంధమైన ప్రసారాలు చేయటమూ ఆల్ యిండియా రేడియోకు తగదనీ వానిమూలంగా రేడియో ప్రసారం కేసే సంగీతపు స్థాయితగ్గి పోతున్న పని విశద పరిచారు.

"ఎ. ఐ. ఆర్. ప్రకటనల మీద ఆధారపడటం ఒకసారి జరిగితే ఆ ప్రకటనకు అంత మనేదిఉండదు. వాటిని అవుదామన్నా అవటానికి వీలు లేకుండా పోతుంది, అదీకాక ప్రకటన కర్తలలో చాలా మంది విదేశీయులుగా ఉన్నారు. వారి చెప్పుచేతుల్లో ఉండటం ఎ. ఐ. ఆర్. కు అంత మంచిదికూడా కాదు" అని కూడా డా॥ కేస్కర్ ఆ సందర్భంలో తెలియపరిచారు.

ఫిలిమ్ సంగీతాన్ని గురించి డా॥ కేస్కర్ ఇలా అన్నారు:

"ఫిలిమ్ సంగీతాన్ని ప్రసారం చేయరాదన్న అభిప్రాయం నేడిక్కడా లేదు. ఎ. ఐ. ఆర్. ప్రసారం చేసే సంగీతంలో నూటికి పది వంతులు సామాన్యంగా లలిత సంగీతంగానేఉంటోంది. కాని దానికికూడా ఒక స్థాయి ఉంటూ నేఉంది.

"వివిధ భారతి అన్నకార్యక్రమాన్ని ఎ. ఐ. ఆర్ ఒక సంవత్సరంక్రితంప్రారంభించింది, అయినా అది అమితమైన ప్రజాదరణకు పాత్రమైంది, శ్రోతలలో లలిత సంగీతాభిరుచిని కలిగించింది."

గంట వెనక్కు తిరిగిన గడియారాలు

లండన్, అక్టోబర్ 4

బ్రిటన్‌లో ఉన్న గడియారాలన్నీ యీ రోజుతో ఒక్కసారిగా ఒక గంట వెనక్కు తిరిగినాయి అలా జరగటం వల్ల రేపు తెల్లవారేటప్పటికి వగటికాలంలో వాటికొక గంట కలిసి వస్తుందట.

ఈ విధమైన మార్పులవల్ల ఇక ముందు బ్రిటన్‌లోని గడియారాలు గ్రీన్‌విచ్ కాలమానానికి ఒక గంట వెనుకగా నడవటం జరుగుతుంది.

అసలీ విధంగా గడియారాన్ని వెనక్కు త్రిప్పటమన్నది ప్రప్రథమంగా 1916లో (ప్రథమ ప్రపంచ సంగ్రామ సమయంలో) ప్రారంభమయింది. అప్పుడాపని చేయటానికి కారణం ఆ వేసవి కాలంలో ఒక గంట ముందుగా పనులు మేలుకొనేటట్టుచేసి దేశంలోని 'ఫ్యూయల్' (కట్టెలు)ఖర్చును తగ్గించటమేనని తెలుస్తోంది

అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్

లక్ష్యాల వివరణ

అంతర్జాతీయఆర్థికకార్పొరేషను ప్రపంచ బ్యాంకుతోసన్నిహిత అనుబంధంగల అంతర్జాతీయ పెట్టుబడి సంస్థ ఈ కార్పొరేషను మూల ధనం 9 కోట్ల 80 లక్షల డాలర్లు. ఈ సంస్థలో సభ్యత్వంవహిస్తున్న 55 దేశాల ప్రభుత్వాలు ఈ మూలధనాన్ని చెల్లించాయి, వెనుకబడిన సభ్యదేశాలలో ప్రభుత్వపు హామీలేమీ లేకుండానే పెట్టుబళ్ళు పెట్టి, వాటి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడమేఅంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్ లక్ష్యం, ప్రైవేటు పెట్టుబళ్లు, ప్రైవేటు యాజమాన్యం గల సంస్థలలో ఈ కార్పొరేషను పెట్టుబళ్లు పెడుతుంది ప్రైవేటు పెట్టుబడితో ఇది పోటీ చేయదు. మానేజ్మెంటులో జోక్యం కల్పించుకోదు కూడా, వస్తు తః అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషను, పెట్టుబళ్ళు పెట్టే సంస్థేగాని, రుణాలు యిచ్చే సంస్థకాదు, ప్రాజెక్టులు మంచి లెడ్డలను పరిశీలించి తదనుగుణ్యంగా అది పెట్టుబడి యిస్తుంది ప్రపంచ బ్యాంకు పరిశీలన, అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషను ప్రైవేటు వ్యాపారస్తులతో ముఖాముఖిగా వ్యవహరిస్తుంది, ప్రభుత్వాలతో ఇది ప్రమేయం పెట్టుకోదు ప్రైవేటు సంస్థలలో మాత్రమే పెట్టుబడి పెడుతుంది ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న, ప్రభుత్వంచే నిర్వహించబడే సంస్థలలోగాని, యాజమాన్యంలో ప్రభుత్వం ఎక్కువగా భాగస్వామ్యం వహించే సంస్థలలోగాని ఇది పెట్టుబడి పెట్టదు, అయితే, ఏ సంస్థలోనైనా ప్రైవేటు పెట్టుబడి ఆధిక్యంగా ఉండి, ప్రభుత్వ పెట్టుబడి స్వల్పంగా ఉన్న సందర్భాలలో కార్పొరేషను అట్టి సంస్థలకు కూడా ఆర్థిక సహాయం చేయవచ్చును. కార్పొరేషను ప్రభుత్వపు హామీలను కోరదు.

ప్రాజెక్టు స్థలం

ప్రాజెక్టు సభ్యదేశంలోగాని, సభ్యదేశంయొక్క ఆధీన ప్రాంతంలోగాని ఉండాలి. అంతగా అభివృద్ధిచెందని ప్రాంతాలలో మాత్రమే, అనగా ఆఫ్రికా, ఆసియా, మధ్యప్రాచ్యం, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికాలోను, యీరావులోని కొన్ని ప్రత్యేకప్రాంతాలలోనుమాత్రమే కార్పొరేషను పెట్టుబళ్ళు పెడుతుంది. ప్రధానంగా పారిశ్రామిక సంస్థలలో డబ్బుపెడుతూ మామూలుగా కార్పొరేషను 500,000 డాలర్లకు తక్కువ అస్తులుగల సంస్థలలో పెట్టుబడి పెట్టదు,

పెట్టుబళ్లు

ఒక ప్రాజెక్టుక్రింద అయే మొత్తం వ్యయంలో కార్పొరేషను సగానికి మించి భరించదు, సామాన్యంగా అది ఒక్కొక్క ప్రాజెక్టు కింద 100,000 డాలర్ల మొదలు, 2,000,000 డాలర్ల వరకు పెట్టుబడి పెడుతుంది కార్పొరేషను పెట్టే పెట్టుబళ్ళు మామూలుగా నిర్ణీతమైన పద్ధతినయిచ్చే రుణాలవంటివి కావు ఇటు మామూలు రుణాలకూ అటు వాటా మూలధనానికీ మధ్యరకంగా వుంటాయి ఈ పెట్టుబళ్ళు అంటే, ఈ రుణాలపై ఏటో కొంత వడ్డీ ఉంటుంది. అంతేకాక లాభాలలోను, వ్యాపారాభివృద్ధిలోను పాల్గొనే హక్కు కార్పొరేషనుకు ఉంటుంది,

కార్పొరేషను తానిచ్చిన రుణాన్ని పూర్తిగా గాని అందులో కొంతభాగాన్ని గాని వాటా మూలధనంగా మార్చవచ్చును, లేదా వాటామూలధనం క్రింద కొంత డబ్బు చెల్లించవచ్చును. లాభాలలో కొంత వాటా పుచ్చుకోవచ్చును, కార్పొరేషను ఆయా సంస్థలలో ఏవిధంగా పాల్గొనాలి అనేది ఆయా సందర్భాలను బట్టి నిర్ణయించబడుతుంది. కార్పొరేషను తానిచ్చే రుణాలకు ఒక స్థిరమైనవడ్డీ రేటంటూ ఏమీ నిర్ణయించలేదు, పరిస్థితుల్ని బట్టి అది మారుతూ ఉంటుంది

కార్పొరేషను ఏ సంస్థలో నైనా పెట్టుబళ్ళు పెట్టేప్పుడు ఆ సంస్థ ఆస్థిని తాకట్టు పెట్టించుకోడం కంటే, దానికి అర్జన శక్తి ఉందా లేదా అనే విషయానికి ఎక్కువ ప్రాముఖ్యత యిస్తుంది,

కార్పొరేషను మూలధనం డాలర్లతో ఉంది, పెట్టుబడి మరుతులు అనగా లాభాలు ఇండి కరెన్సీలు సుస్థిరమైనవిగా ఉంటే, కొంతవరకు పెట్టుబడి ఇతర దేశాల కరెన్సీలలో కూడా వ్యక్తం చేయవచ్చును

కార్పొరేషను ప్రైవేటు పెట్టుబడిదారులను ప్రోత్సహించి వారితో సహకరించి వారు పెట్టుబళ్లు పెట్టిన సంస్థల అభివృద్ధిలోకి వచ్చిన అనంతరం తన పెట్టుబళ్ళను ఉపసంహరించి మళ్ళీ కొత్త సంస్థలలో డబ్బు పెడుతూ ఉంటుంది, అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషనులో 60 దేశాలుసభ్యత్వం వహిస్తున్నాయి,

పాకిస్తాన్‌మీద 'కలాత్' తిరుగుబాటు

కరాచీ, అక్టోబర్ 5

బెలూచిస్తాన్ లోని "కలాత్"సంస్థానపు మాజీ పరిపాలకుడు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా తన సైన్యపతాకాన్ని ప్రతిష్ఠించాడు.

కలాత్, 1948లో పాకిస్తాన్‌లో లీనమయింది. అది చెల్లదనీ, తనది స్వతంత్ర దేశమనీ యిప్పుడు ఆ మాజీ పరిపాలకుడు ప్రకటించాడు.

ఈ వార్తను ఈరోజున పాకిస్తాన్ పత్రికలే ప్రకటించినాయి.

కలాత్ మాజీ పాలకుడు మీర్ అహమ్మద్ యార్ ఖాన్‌ను కరాచీ రావలసిందని పాక్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా యెన్నోసార్లు కోరాడు' కాని, ఆయన వాటినేటినీ లక్ష్యం చేయలేదు. అంతే కాదు; "అంతగా అవసరముంటే నువ్వే యిక్కడికి రావలసింది" అని కబురు చేశాడు

ప్రస్తుతం, కలాత్ సంస్థానం మీర్ అహమ్మద్ యార్ ఖాన్ అధీనంలో ఉన్నదని తెలుస్తోంది.

కరాచీ వెళ్ళటానికి నిరాకరించటమే కాకుండా కలాత్ పాలకుడు ఆ వెంటనే అంతవరకు తన సంస్థానంలో యెగురుతూ ఉన్న పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని తీసి పారేశాడు. అంతేకాదు; ఆ పాక్ పతాకం స్థానంలో తన పురాతన సంస్థాన ధ్వజాన్ని యెగరేశాడు కూడా.

పశ్చిమ పాకిస్తాన్‌లో విలీనం కాకపూర్వం కలాత్ సంస్థానం వైశాల్యం 54వేల చదరపుమైళ్లు జేది. అక్కడి జనసంఖ్య సుమారు 8 లక్షలు.

లండన్‌లో లోకమాన్య తిలక్ స్మారక చిహ్నం

విరాళాలకోసం నగరానికి శ్రీ టహమాంకర్ ఆగమనం

హైదరాబాద్, అక్టోబర్ 4

లండన్‌లో లోకమాన్య బాల గంగాధర తిలక్ స్మారక చిహ్నం నిర్మించడానికి నగరంలో ద్రవ్యం వసూలు చేయడానికి గాను శ్రీ డి. వి. టహమాంకర్ వచ్చేశారు. ఈయన లండన్‌లోని తిలక్ స్మారకకమిటి కార్యదర్శి.

ఇందుకుగాను లండన్‌లో పలుకుబడి, పేరు ప్రతిష్ఠలుకల పెద్దలతో ఒక కమిటీ స్థాపించ బడిందని శ్రీ టహమాంకర్ తెలిపారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫెన్నార్ బ్రాక్‌వే ఈ కమిటీ అధ్యక్షుడు. లార్డ్ లిస్టోవెల్ ఉపాధ్యక్షులు శ్రీ టహమాంకర్ కార్యదర్శి సర్ వాలంటైన్ చిరాల్ కేసులో వాదించడానికిగాను 1918-19 లో లండన్ వెళ్ళినప్పుడు శ్రీ బాల గంగాధర తిలక్ బసచేసిన ఇంటి ముఖద్వారంవద్ద ఒక ఫలకంస్థాపించి లోకమాన్యుని స్మృతిని గౌరవించ దలుస్తున్నారు.

లోకమాన్యుని స్మారక చిహ్నం నిర్మించేపథకానికంతటికీ రూ. 4 లక్షలు కావలసిఉన్నదనీ, భూరి విరాళం ఇవ్వడానికి భారత ప్రభుత్వం వాగ్దానం చేసిందనీ శ్రీ టహమాంకర్ తెలిపారు.

ఇందుకుగాను హైదరాబాద్‌లో ద్రవ్యం వసూలు చేయడానికి తాను వయత్నిస్తున్నాననీ, ఈ పథకాన్యానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు దయతో భూరి విరాళం ఇచ్చారనీ ఆయన తెలిపారు,

ఆల్జీరియా జాతీయ పోరాటం

ధన సహాయంకోసం అరబ్ లీగ్‌కు విజ్ఞప్తి

కైరో, అక్టోబర్ 4

కైరోలోని స్వతంత్ర ఆల్జీరియా ప్రభుత్వ ఉత్తరాఫ్రికా వ్యవహారాల మంత్రి శ్రీ అబ్దుల్ హమీద్ మెహ్రీ ఆల్జీరియాలో జాతీయపోరాటంసాగించటానికిగాను 120 లక్షలపౌండ్లు సహాయంగా ఇవ్వాలని అరబ్ లీగ్‌ను కోరినట్టు తెలిపారు.

కేరళ: కేంద్ర ప్రభుత్వము

నగరంలో హిరేన్ ముఖర్జీ ప్రసంగం

హైదరాబాద్, అక్టోబర్ 5

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ అక్టోబర్ 8 వ తేదీ సాయంకాలం 6 గంటలకు తిలక్ స్మారక భవనం (రామ్‌కోటి)లో "కేరళ: కేంద్రప్రభుత్వము" అనే విషయంపై ప్రసంగిస్తారు, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షత వహిస్తారు

ప్రభుత్వ సహాయంతో హిందీభాషా వ్యాప్తి

మచిలీపట్నం, అక్టోబరు 5

మచిలీపట్నం హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యాన హిందీభాషా వ్యాప్తికి సంబంధించిన పథకం యీ రోజున యిక్కడ ప్రారంభింప బడ్డది.

హిందీ వ్యాప్తికిగాను ఈ మండలి చేసే ఖర్చులో (ప్రభుత్వ మీదం పొందిన ఖర్చులో) నూటికి 60 వంతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరిస్తుందనీ, మిగిలిన దాన్ని హిందీ ప్రేమిమండలి భరించాల్సి ఉంటుందనీ యీ సందర్భంలో తెలియ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని (సబ్సిడీని) పొందే 44 కేంద్రాలలోనూ ఈ మండలి ఒకటి. ఈ 44 కేంద్రాలూ కూడా దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాజమాన్యాన పనిచేస్తూ ఉంటాయి.

అక్టోబరు 9వ తేదీ వరకు

ప్రతిరోజు 2-30 గంటలకు మ్యాట్నీ

త్యాగయ్య

(సరికొత్త కాపీ)

(మ్యాటినీ ఆటలలో మొదటి సారిగా)

నాగయ్య, జయమ్మ

ప్రభాత్—హైదరాబాద్

(Bahar)

15 వ వారం!

బాంబే ఫిలిమ్స్‌వారి

యహూదీ

సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, అన్వర్ మీనాముంతాజ్, హెలెన్, కుక్కూ

నిర్మాత: సావక్ బి. హెచ్

దర్శకత్వం: బిమల్ రాయ్

సంగీతం: శంకర్, జైకిషన్

రాయల్

హైదరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

శ్రీసినీ కార్పొరేషన్ రిలీజ్

(Trupix)

నేడే చూడండి! నేడే చూడండి!!

పద్మిని పిక్చర్స్ వారి

* సుహాగ్ *

తారాగణం: టి. ఆర్. రాజకుమారి, జమున శివాజీ గణేశన్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు

లిబర్టీ & యాకుత్ మహల్

హైదరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Cima) - చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ -

Printed and Published by
Srimati Seeta Yudhvir at
VIR MILAP PRESS
Mukarram Jahi Road,
Hyderabad,
Editor:
K. S. Subrahmanyam

బ్రహ్మాండమైన గేవాకలర్‌తోను, నయనానందకరమైన డ్యాన్సులతోను, భయకంపితమైన సాహసకృత్యాలతోను, మధురమైన సంగీతంతో కనులపండువుగా ఉన్న వినోదాత్మక చిత్రం...

ఫిల్మిస్తాన్ సమర్పించు

హంబి కుచ్ కమ్ నహీం

తారాగణం: అమితా, రంజన్, సుమిత్ర, పి. కైలాష్, మంజు, రామ్‌అవతార్, మజ్ను, రాజ్‌కిశోర్, రాజేశ్వర్ సింగ్

దర్శకత్వం: రమణ్‌లాల్ దేశాయ్ సంగీతం: ఎస్. డి. బాతిష్

దిల్‌షాద్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్

(cima) ఆటల సమయాలు: 6-30, 9-30 —ఫిల్మిస్తాన్ రిలీజ్—

నేడే చూడండి!

పరమ విజయవంతమైన 6 వ వారం!

ఆదర్శలోక్ సమర్పించు

తీర్థయాత్ర

(800 పుణ్య స్థలాలు గేవాకలర్‌లో చూడండి)

తారాగణం: మహిపాల్, జైమాల, హీరాలాల్

ప్యారెస్—హైదరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Trupix) — ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ -

14వ సంయుక్త వారం!

శ్రీ ప్రొడక్షన్స్ వారి

మంచిమనసుకు మంచిరోజులు

ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ

సాగర్ రాజేశ్వర్ మార్కండేయ

హైదరాబాద్ సికిందరాబాద్ పరేంగల్

రామా కొత్తగూడెం హాసుసూడా రాయచూర్

ఆటల సమయాలు: 6-00, 8-30

(Cima) - రాజశ్రీ రిలీజ్ -